5 RNGA113 BIC

తిరపతి మనిషి చావకూడదు

(నాటికలు)

ఎన్. ఆర్. నంది

VISALAANDHRA BOOK HOUSE VISAKHA-2

నవోదయ పబ్లిషర్స్ విజయవాడ-2
గుంటూరు-2

6

TIRAPATI—
MANISHI CHAVAKOODADU (Plays)

—N. R. Nandi

NAVODAYA PUBLISHERS
Eluru Road, Vijayawada-520 002
Publication No. 144

First Edition
September 1973

Printed at :
BEST PRESS
Vijayawada-520 002

Cover Design
BAPU

Price :
Rs. 3-50

వార్నింగ్

"ఈ నాటికలను ప్రదర్శింపబోవు వారు రచయిత ఖితానుమతిని పొందడం ముఖ్యం – అని ప్రతీ నాటకం స్తకంలోనూ ప్రకటిస్తున్నా కొంతమంది ప్రదర్శకులు రచయిత లిఖితానుమతికి 'బొడ్డూపా' పెట్టి, నాటకాలు య్యడం ఒక అలవాటుగా చేసుకున్నారు. అది ఆచారం డా అయిపోయింది యిప్పుడు! ఆ ఆచారాన్ని శిక్షించ నికి రచయితకు కాపీరైట్ హక్కుతో కోర్టుద్వారా ందని – అది ప్రదర్శకులకు ఎంతటి విపత్తులను తెచ్చి డుతుందో బహుశః తెలుగు ఎమెచ్యూర్, ప్రొఫెషనల్ ప్స్‌కి తెలీదనుకుంటాను. ఈ 'తెలీడం' తెలియపర్చ నికి నేనీ వార్నింగ్ యివ్వటం లేదు. కాని నా నాటక టికలను ఎట్టివిధంగా ప్రదర్శింపదలచుకున్నా–ముందుగా వ్రాతమూలకమైన అనుమతిని పొందిగాని–వాటిని ప్రద ంపరాదు. అలా ఉల్లఘించిన వారు తదుపరి ఎలాంటి వాంతరాలకు గురైనా దానికి బాధ్యుణ్ణి నేను కానని పనయంగా మనవి చేసుకుంటున్నాను."

భవదీయుడు

రచయిత

నా చిరునామా
ఎన్. ఆర్. నంది,
పోస్టు పూళ్ళ,
మగోదావరి జిల్లా,
ఆంధ్రప్రదేశ్.

తిరపతి

రంగస్థలం

[శతపతి ధనవంతుడైన బట్టల వ్యాపారస్తుడు. పిల్లికి బిచ్చం పెట్టడు. అతని తత్వానికి తగినట్టి యిల్లుకూడా ఉంటుంది. అయితే ఎవరో మరొకరు ఆ యింటిని బలవంతంగా కాస్త బాగా కనిపింప జేయాలని కొన్ని ఆధునిక అలంకరణలు ఆయింట్లో ఉంచుతారు. రెండు మూడు కుర్చీలు, ఒక టేబులు. గోడకు తిరుపతి వెంకటేశ్వరుని చిత్రం. చిత్రం ప్రక్కనే బట్టల దండెం. ఒకవేపున ఉన్న మార్గం వీధిలోకి, రెండవవేపు మార్గం ఇంట్లోకి.

తెర లేవగానే శతపతి ప్రవేశం. వీధిలో నుండి ప్రవేశిస్తూనే వీధి తలుపులు తీసి ఉన్నయ్యని సణుక్కుంటూ ఉంటాడు—

శ : హరి, హరీ! వీళ్ళకెన్ని సార్లని చెప్పటం— 'వీధితలుపులు వేసుకొండర్రా, లంకంతకొంప—ఎట్నుంచి ఎవడు దూరి ఏ వస్తువు పట్టుకు పోయినా, మళ్ళీ మన జన్మెత్తుకొని కొనగలమా' అని నెత్తీ నోరు బాదుకొని అరచినా లక్ష్యపెట్టరేం ఖర్మరా దేవుడా!

[పెద్దగా] ఒరే! ఆవాలూ! ఆవాలూ! [సమాధానం రాదు] ఒరే రామిగా!

రా : (లోపలనుంచే) అయ్యా!

(రాముడొస్తాడు)

రా : .... ?

శ : .... పీది తలుపులలా బార్లా తీసేసి ఎవరి మానాన వాళ్ళు గుర్రెట్టి నిద్ర పోతూవుంటే ....

(తన తప్పు గుర్తించి రాముడు వెళ్ళి తలుపులు దగ్గరగా వేసొస్తాడు)

రా : లేదండి. నేను తలుపు దగ్గరగానే ఏశాను.

శ : అఘోరించలేకపోయావ్. సరే. అమ్మ గారెక్కడ వున్నారు?

రా : పూజగదిలో బాబయ్యా!

శ : పూజలేనా చేస్తూవుంట

రా : అవునండి

శ : పళ్ళా కాయలూ తెచ్చారా?

రా : తెచ్చేసే వుంటారండి

శ : తెచ్చేసే వుంటారు. శ్రీహరీ! ఈకొంపలో ఎట్లా చావడంరా బాబూ! పైసా పైసాచొప్పున నేను కూడబెట్టుకొస్తుంటే వీళ్ళంతా నా ప్రాణానికిపడి పీక్కుతింటున్నారు. (రాముడు జారుకుంటాడు) ఈ కొంపలో ఒక్కడికి దబ్బువిలువ తెలిసినట్లు కనిపించదే - వీళ్ళతో ఎలా చావడమో అర్థం కావడంలేదు.

[సత్యవతి లోపలి నించి వచ్చింది]

స : ఒరే మిరియాలూ! నోరు పడిపోయేలా అరుస్తూవుంటే చెవుల్లో చెట్లు మొలిచాయట్రా! నువ్వు త్వరగా బజారుకి వెళ్ళి (భర్తని చూస్తుంది. ఆగిపోతుంది.)

శ : ఉఁ వెళ్ళు. ఆగిపోయావేం? చెప్పు మరోడజనుఅరటిపళ్ళూ, రెండు పెంకాయలూ తీసుకురమ్మనమను. ఇంట్లో మొక్కలు మొలిచి ఊఁ తెగ లక్షలు కాస్తున్నాయిగా. కావలసినప్పుడల్లా రాల్చుకోడానికి.

స : (మాట మారుస్తుంది.) అబ్బబ్బ! ఏవిటండీ అలా నాలుక పీక్కుంటారు? నేను చెప్పేది పూరి గా వినకుండానే మీ సణుగుడూ మీరూనూ? వాణ్ణి బజారుకెందుకు వెళ్ళమంటున్నానను కుంటున్నారు?

శ : ఎందుకు? కొంపలో మనం పాతరేసిన సొమ్ము తరిగే ఉపాయాలు ఆలోచించుకురమ్మనడానికి! ఒసేవ్, డబ్బే డబ్బు! ఈ నాలుగు రాళ్లూ వున్నన్నాళ్లు యీమ్మని ఎగరేసేస్తే తర్వాత నీముఖం కుక్క లైనాచూడవ్. నే నెందుకు చెపుతున్నానో విను.

స : అబ్బబ్బ! ఎదుట మనిషి మాటే ఇహ వినిపించుకోరేవిటమ్మా! మీపాటి జ్ఞానం నాకూవుంది. వాణ్ణి బజారుకి పంపించడ మెందుకో తెలుసా? ఇందాక జానకిరామయ్య మన పాతబాకీ యిచ్చేస్తానని, మీ రొచ్చాక కబురంపితే పైకం తెస్తానని చెప్పాడు.

శ : నిజం, నిజమే? ఆహా ఎంత సద్బుద్ధి! ఎంత మాట నిలకడ! ప్రజలంతా ఇలా అన్నంత నిజాయితీగా ప్రపర్తిస్తే, పంచవర్ష ప్రణాళికల అప్పులకు పై దేశాలకు పోయే గతెందుకు పడుతుంది మన వాళ్ళకు!

[శతపతి అలా గొణుక్కుంటూ వుండగా సత్యవతి రాముడి చేతికి రూపాయి నోటిచ్చి—రెండు కొబ్బరికాయలు, డజను అరటి పళ్లూ తీసుకు రమ్మనమని సైగ చేస్తుంది. వాడు నోటు తీసుకొంటాడు]

ర : ఎళ్ళి ఆ బాబుని కేకేసుక రమ్మంటారా బాబయ్యా?

శ : ఇకరమ్మంటారా అని మెల్లగా అంటావేంరా? వెళ్ళి చప్పున పిల్చుకురా— [వెళ్ళి బోతాడు రాముడు] ఒరే తిరిగొచ్చేటప్పుడు ఒక అరటి పండు కూడా పట్రా—స్వామికి సమర్పించుకుందాం.

[రాముడు వెళ్ళిపోతాడు]

స : ఒరే మిరియాలూ! ఆ అరటిపండు ఆ మైల చేతులతోనే తెస్తావేమిటి? లోపలికి పెళ్ళి చేతులూగట్రా శుభ్రంచేసుకొని సంచి తీసుకొని వెళ్ళు.

ర : సరేనమ్మగోరూ — [ఇంట్లోకి వెడతాడు]

[సత్యవతి కూడా ఇంట్లోకి వెళ్ళబోతుంది.]

శ : ఏవే సత్యవతీ! అబ్బాయింకా ఉద్యోగం నించి తిరిగి రాలేదా?

స : ఏం ఉద్యోగమండోయ్, అబ్బాయికి ఉద్యోగం దొరికిందా?

శ : ఆ చేస్తున్న పాతపనే రోడ్లి నస్పెక్టర్!

స : చాల్లేండి వేళాకోళాలు వాడేం పని చేయాల్సిన ఖర్మం లేదు— మీ రున్నంత వరకూ.

శ : అంటే, నేను చచ్చాక ఆ ఖర్మ పడుతుందంటావ్?

స : చాల్లేండి—నోటికెలాంటి అపచ్యాలొస్తే, అలాంటి వల్లా మాటాడే సెయ్యటమే. ఒక వారమని లేదు, ఒక వర్జమసలేదు. ఇప్పుడా చావు లకు మరణాలకు ఏం తొందరొచ్చిందని శుక్రవారప్పూట అలా అరుస్తారు?

శ : పురిచానే బాబు! అన్నట్టు పోతే పెళ్ళివిషయం ఏం చేద్దామంటావ్?

స : సంబంధాలు రానివ్వండి,

శ : సంబంధాలు రమ్మనగానే వస్తాయటే. నేనో సంబంధం వాడికి చూశాను.

స : ఏ సంబంధం?

శ : నాకు నచ్చిన సంబంధం

స : మీకు నచ్చిన సంబంధం ఎలాంటిదో నాకు తెలుసు.పిల్ల ఎలావున్నా అది తెచ్చే ఆస్తి మీద వుంటుంది మీ దృష్టి!

శ : అహా! అలాగా! తమకు నచ్చిన సంబంధం తీసుకొస్తే ఇహ ఈ హాల్లో కుండా పూజామందిరాలే వెలుస్తాయి. ఏమో, నా కదంతా తెలీదు. నేను వాడికో సంబంధం చూశాను.

స : అహా! ఏర్పాట్లన్నీ ముందే చేసేసుకున్నారన్న మాట మరి! వాడికాపిల్ల నచ్చుతుందో లేదో ఏమైనా ఆలోచించారా?

శ : వాడికి నచ్చుతుందో లేదో అని ఓ కమిటీ వెయ్యడానికి ఇక్కడ నేనేం ఢిల్లీ మంత్రి ననుకున్నావటే? మనది ఒకటేమాట. అనుకున్నాను. వెళ్ళాను. అమ్మాయిని చూశాను. వచ్చాను.

స : ఉహూ! అప్పుడే అమ్మాయిని చూసుకోవడం వరకూ వచ్చిందన్న మాట!

శ : ఆ! సావరిన్ కాసులా లక్షణమైనముఖం. కాకపోతే కాస్త చామన చాయ. ముక్కు మేలిమి బంగారము. పెదాలు సువర్ణతీగలు. ఒక కన్నుమెల్ల. అయితేనేం చిల్లు బుగ్గలు. బుగ్గమీద పుట్టుమచ్చ .... వూహించుకో. రంభలావుంటుందో, దాని అమ్మమ్మలా వుంటుందో

స : ఏవిటా వర్ణనలూ, పోలికలూను ఆ వర్ణనబట్టిచూస్తే అబ్బాయి ఆ పిల్లను ససేమీరా చేసుకోడని వాడి తరపున నేను చెబుతున్నాను.

శ : ఎలా చేసుకోడో చూస్తానని మా తిరుపతి తరపున నేనూ చెపు తున్నాను.

స : ఒహో! బావమరిది తిరుపతయ్యగారి సంబంధమా? బాగుంది బాగుంది!

శ : ఏమిటే బాగుండడం?

స : ఏవిటా? గుళ్ళు కట్టిస్తాను, గోపురాలు కట్టిస్తాను అని వేలకు వేలు వసూలు చేసి అది కాస్తా పాతిక వేలు పోగవగానే గుట్టుచప్పుడు కాకుండా గుళ్ళో లింగాన్నే మింగేసిన తిరుపతయ్య కాడా? ఉద్యోగా లిప్పిస్తాను? కోర్టుల్లో గెలిపిస్తానని లంచాలు లాగి, ఒక్కొక్కడికీ మొండి చెయ్యిచూపిన తిరుపతయ్యకాడా ఈ తిరుపతయ్య? ఎవరికి తెలీని భాగోతమని ఇదంతా?

శ : అదంతా ఎవరికోసం చేశాడే? ఆ ఒక్కగానొక్క కూతురు కోస మేనా? దానికి పెళ్ళయ్యాక మనవాడి కోసమూ

స : అవునవును. బావమరదులిద్దరిది ఒకటే వ్యాపారంగా. లేచి స్నానా నికి రంగి— [ఇట్లోకి వెడుతుంది. శతపతి కూడా వెళతాడు] [క్షణం తరువాత తలుపు ఎవరో తడతారు. రాముడు వచ్చి తలుపు తీస్తాడు. వెంకటరమణ కంగారుగా ప్రవేశిస్తాడు]

వె : ఒరే ధనియాలూ! అమ్మొక్కడుందిరా?

ర : పూజగదిలో ఉన్నారు. ఏటి కధ అంత అలసి పోయినట్టున్నారు?

వె : ఆఁ ఏం లేదురా, మన డాక్టరు గాయ లేరూ—

ర : ఆ ఆఁ ఆగొడ్లా డాకిచేరుగారు—

వె : ఆఁ ఆయనే—వాళ్ళంటో అందరూ— (నసుగుతాడు)

ర : ఆఁ వాళ్ళంటోఅందరూ — ఏటి బాబయ్య?

వె : అదేరా, వాళ్ళింట్లో అందరూ వెళ్ళి పోతున్నారు.

రా : ఎక్కడికి ?

వె : తిరుపతికిరా.

రా : మీకంగారు చూసి ప్రైకెళ్ళి పోతున్నారేమో అనుకున్నాను బాబయ్యా! [ఆకాశం వేపు చూపిస్తూ] ఏంబాబు. అంతా ఒకేసారి రవాణా అవుతున్నారు– మొక్కుబళ్లేవన్నా వున్నాయా?

వె : అదేం కాదులే. కేవలం చూసేందుకే వెడుతున్నారు. వాళ్ళు వెడుతున్నారు గాబట్టి నేనూ వెళ్ళాలి.

రా : మీరెందుకు బాబూ?

వె : డాక్టర్ గారమ్మాయి ఉమ వెడుతుందిరా.

రా : ఆఁ, అదీ సంగతి. అమ్మాయిగోరు లేకపోతే బాబుగోరికి యిక్కడ పగళ్ళూ రేత్రిళ్ళూ ఒకేలాగుంటాయిగా. ఆఁ మేంకూడా వొస్తాం సినబాబుగోరూ!

వె : వొద్దువుగానిలే! అసలు మీరంతా రావల్సి వుంటుందేమోలే, డాక్టరుగారికీ, ఆయనభార్యకు ఉమను నాకివ్వడానికి యిష్టమే. కానీ! అమ్మకి నాన్నకీ యిష్టమో లేదో తెలీదుగా! వాళ్ళు ఒప్పేసుకుంటే సరేసరి లేదా నేనొక్కణ్ణీ తిరుపతి చెక్కేస్తాను.

రా : ఏటీ? పెళ్ళాడేసేందుకే?

వె : ఆఁ,

రా : అయితే గుట్టు చప్పుడు కాకుండా పెళ్ళాడెయ్యండి బాబయ్యా.... మరి నేనూ వొస్తానందోయ్.... ఆ నేను బజారు వెళ్ళి స్తాను బాబూ—(పోతాడు)

వె : (లోపలికి కేకేస్తూ) అమ్మా....అమ్మా!....

స : (వస్తుంది) ఏమిట్రా?

వె : అమ్మా! ఒక వందరూపాయలు అర్జంటుగా కావాలే!

స : వంద రూపాయలే! నన్నెక్కడనుంచి తెమ్మంటావురా?....అయినా అంత అర్జంటు పనేమిటి?

వె : తిరుపతి వెళ్ళాలమ్మా-

స : తిరుపతే?

వె : ఆ తిరుపతే

స : ఆ సంబంధం నీకు నచ్చిందట్రా?

వె : అవునమ్మా

స : అవునా? ఆ పిల్లను చూశావా?

వె : చూడమేవిటి? మాటాడుకుంటాం కూడా

స : మాటాడు కుంటారా? ఏమని?

వె : సినిమా గురించి, రోడ్ల గురించి! ఆఁ! గోదావరి గట్ల గురించి

స : ఆ ఆఁ— అయితే ఆ పిల్ల నీకు నచ్చిందన్నమాట!

వె : నచ్చిందమ్మా—ముమ్మాటికీ నచ్చింది

స : ఏమిట్రా ఆ పిల్లలో నీకు నచ్చింది?

వె : ఆమె అందం

స : అందమా? [వెటకారంగా] కళ్ళు నచ్చలేదూ?

వె : కళ్ళు కూడా నచ్చాయమ్మా ఆ కళ్ళేం, ఆ కళ్ళు చాలా బ్రాడ్‌గా లోటస్ ఆంత వైట్ కలర్‌తో ఏవో నాటీ డ్రీమ్స్ కంటున్నటు— చిలిపిగా రోల్ అవుతూ వుఁటే — అమ్మా ఏమని వర్ణించడం? చాలా తమాషాగా వుంటాయి. అమ్మా! నువ్వొక్కసారి గాని

చూస్తే, నువ్వు అలా అయిస్తే పోయి స్ఫుత్నిక్‌లో వైకాలా అలా రోదసీ మండలంలో తేలిపోతావ్!

స : ఆ, ఆ తేలిపోతున్నాయి కాళ్ళు! ఒరే రమణా! నీకేమొచ్చిందిరా ఆ సంబంధానికి యిష్టపడుతున్నావ్!

వె : ఇక నుండి నన్ను రమణ అనకమ్మా! నేను ఉమాపతిని! ఆ అమ్మాయి పేరు ఉమ

స : ఉమేవిట్రా నీతలకాయ్! దానిపేరు పుల్లమ్మరా.

వె : ఆపేరు దాని అమ్మమ్మ పేరమ్మా!

స : నామొహం ... ఒరే వెంకట్రమణా! మీనాన్నగారు ఆపిల్ల ఆస్తి కాసించి ఆ సంబంధం చూస్తున్నార్రా

వె : కానియ్యమ్మా నాన్నగారిని ఆస్తికి, నన్నా అమ్మాయికి ముడెట్టెయ్యండమ్మా, మీకు పుణ్యం వుంటుంది.

స : అయ్యో ఖర్మా! నీమీద ఎన్నాళ్ళపెట్టుకున్నార్రా! రమణా! నిన్నేదో పెద్ద చదువులు చదివించి ఓ మంచి సంబంధం చూసి చెయ్యాలని ఉవ్విళ్ళూరేదాన్ని.

వె : ఇదో మంచి సంబంధమేనమ్మా! ఉమకూడా బి. ఏ. చదివింది

స : అబ్బ-అది బి. ఏ కాదురా! పల్లెటూరి దానికి బి ఏ కూడానా?

వె : ఉమ పల్లెటూరిది కాదమ్మా! వాళ్ళ ముత్తాతల ముత్తాతలది పల్లెటూరట! వాళ్ళంతా కూడా ఈవూరి వాళ్ళే - ఎన్నో దశాబ్దాలనుంచి

స : మన వూరా! నీకేమైనా మతిపోతుందా!

వె : లేదమ్మా వాళ్ళ దావూరే! ఉమ నాకు మిడిల్ స్కూల్లో స్కూల్ మేట్, హైస్కూల్లో క్లాస్‌మేట్, కాలేజిలో సీనియర్ - అప్పటి నుంచీ నాకు తెలుసు

స : ఎవరి గురించిరా నువ్వు చెప్పేది?

వె : ఉమ గురించమ్మా

స : దావి పేరు పుల్లమ్మరా ... తిరుపతయ్య కూతురు దాని గురించేనా నువ్వు చెప్పేది?

వె : తిరుపతయ్య! తిరుపతయ్యెవరు?

స : మీ మామవుతాడు వరసకి. మీ మేనత్త మొగుడు. మీ నాన్నగారి స్వయాన చెల్లెలి భర్త. ఆయన పుత్రికా రత్నమే పుల్లమ్మంటే.

వె : చచ్చాం పో! తిరుపతి మామయ్య కూతురు గురించి కాదమ్మా ఇందాకటినుంచి నే చెబుతున్నది. ఉమ గురించి. రమాపతిగారి జ్యేష్ఠ పుత్రిక చి॥ సౌ॥ ఉమాదేవి గురించమ్మా చెబుతున్నా.

స : రమాపతిగారెవర్రా?

వె : రమాపతిగారినే ఎరగవ్? చట్! నీకు బొత్తిగా జనరల్ నాలెడ్జ్ లేదమ్మా! "ఆయన దేశంలో ప్రసిద్ధి పొందిన పశువుల డాక్టర్. అఖిలభారత పశుసంఘానికి ఉపసంఘమైన ఆంధ్రప్రదేశ్ పశు సంఘం యొక్క జిల్లా సంఘానికి నిలబిడ్డ సంఘం యొక్క కుర్చీ మనిషి. అంటే ఛైర్మన్ ఆఫ్ ది డిస్ట్రిక్ట్ స్టాండింగ్ కమిటీ ఆఫ్ పశుసంఘ, ఆంధ్రప్రదేశ్ బ్రాంచి.

స : బాగుంది నేనేమైనా పశువునను కున్నావట్రా ఆయన గురించి తెలిసుండడానికి? ఆయనకింకా పిల్లలా లేక ఉమ ఒక్కర్తేనా?

స : గట్టిగా అనకురా—అపచారం! ఆ స్వామికి ఆగ్రహం వస్తుంది.

వె : [గట్టిగా] వాన్నచేసిన అపచారం స్వామికి తెలీదనా? నేను పుట్టిన తర్వాత ఆయన ఒక్కసారైన ఆ ఏడు కొండలవాడిని దర్శించేందుకు వెళ్ళారా? కనీసం కృతజ్ఞత తెలుపుకొనేందుకైనా తిరుపతి

పేరెత్తేరా? చెప్పమ్మా యిది అపచారంకాదూ?

స : అపచారమని మనం ఎంతనుకుంటే లాభమేంటి_ఆయన కాయిద పుట్టాలిగాని? ఆయనకీమధ్య పిసినిగొట్టుతనం హెచ్చయిపోతోంది.

వె : పరే, ఆయనకు పిసినిగొట్టుతనం హెచ్చయిపోతోంది. మనమేం మాట చెల్లించుకున్నాం? మనమైనా కనీసం వెళ్ళిచావచ్చుగా? ఆయన ప్రమేయంలేకుండా?

స : ఆయన ప్రమేయం లేకుండానా? తిరుపతికి వెళ్ళడమంటే మాటలా? ఇద్దరికీ టిక్కెట్టుఖర్చులతోబాటు కనీసంనూయాటా భై రెండొందల వరకైనా కావాలా? అది ఎక్కడనుంచి ఇస్తుంది? తాళంచెవులన్నీ ఆయన చేతిలో వుంటే?

వె : పరే నువ్వు తిరుపతి రావడానికి సుముఖంగానే వున్నావుకదా?

[రాముడు ప్రవేశం – సంచితో కొబ్బరికాయ ఒళ్ళతో]

ర : [ఏం తెలీనట్టు] ఏటండోయ్_తిరుపతి అంటున్నారు ప్రయాణ మవుతున్నారేంటి?

స : ఆఆ, నువ్వొక్కడివే తక్కువని ఆలోచిస్తున్నాం — ఇలాతే

[సంచియిస్తాడు తీసుకొని వెళ్ళిపోతుంది ఇంట్లోకి]

ర : ఏటి సినబాబూ, కదెంతవరకు వచ్చింది?

వె : అమ్మ ఒప్పుకోవడం వరకూ వచ్చింది. కాని నాన్నగారే ఒప్పు కోరు. ఆయన మరో సంబంధం తీసుకొచ్చారు.

ర : ఏ సంబంధమందోయ్?

వె : మా తిరుపతి మావయ్య కూతుర్ని కట్టాలని ఆయన ప్రపోజల్, కాని ఆ సంబంధం నాకిష్టంలేదురా ధనియాలు?

రా : గట్టి చిక్కొచ్చిందే! పెదబాబుగారిది మాటంటే మాటే. అందులో కోపమొస్తే మరింత [కాసేపు ఆలోచించి] ఆఁ! నాకోచిన్న ఉపాయం తోచింది. [చెపిలో చెబుతాడు–శతపతి ముఖం తువ్వాలుతో తుడుచుకుంటూ ఏస్తాడు]

శ : ఏవిట్రా, ఆవాలు–వెళ్ళొచ్చావట్రా? జానకి రామయ్య ఏమన్నాడు.?

రా : ఏజానకి రామయ్యఁడి?

శ : హరి, హరీ! ఏజానకి రామయ్యా? నిన్ను ఎక్కడికి వెళ్ళి రమ్మన్నాను?

రా : [తన తప్పు గ్రహించి] ఓ ఆయనాండీ! ఆయన .... ఆయన .... ఇంట్లోలేరండి.

శ : ఇంట్లోలేడు? ఎక్కడ తగలడ్డాడు?

వె : యిల్లాంటప్పుడు క్లబ్బులో తగలెడుతుంటాడండి పేకాట్లోడబ్బు.

శ : అక్కడికి వెళ్ళలేకపోయావా? మనంకాస్త కన్నుమూస్తే – [వెంకట రమణ ఇంట్లోకి జారుకో బోతుంటాడు] ఇలాంటివారు జారుకుంటారు. [రమణతో] నువ్వెక్కడికోయ్ జారుకుంటున్నావ్? ఆగు నీతో మాటాడాలి.

శత : [రాముడుతో] పో! ఆక్లబ్బుకిపోయి, నేనొచ్చానని గట్టిగా చెప్పు. వినిపించుకోపోతే, సూటిగా బాకీ సంగతి చెప్పు: అంతకూ వినిపించుకోపోతే చొక్కా పట్టుకొని ఈడ్చుకరా! [రాముడు పోతాడు] ఇహ, నువ్వు—ఆఁ....నీతో చాలా మాటలాడాలి.

వె : చెప్పండి నాన్నా!

శ : ఆ నువ్విప్పటికి ఎన్ని తెలుగు ఫిల్మ్‌లు చూసుంటావ్?

వె : జ్ఞాపకంలేదు నాన్నా!

శ : సరే, నీకు జ్ఞాపకం లేకపోయినా నాకు జ్ఞాపకముంది. నువ్వు యింటికి 11 గంటలవరకూరాని రాత్రిళ్ళు లెక్కపెడితే మొత్తం నిన్నటికి అయిదువందల ఎనభైమూడు. ఇందులో కనీసం నూటయాభై అయినా తెలుగు పిక్చర్లు అయివుంటాయి.

వె : ఉండొచ్చండి.

శ : వాటిల్లో ఫిల్మ్‌కి సగటున రెండు చొప్పునైనా మొత్తం మూడొందలు పెళ్ళిళ్ళు అయినా చూసుంటావ్. కొండొకచో చిత్రానికి మూడు, నాలుగు జోడీలకు జరిగిన పెళ్ళిళ్ళూ చూసుంటావ్ కాబట్టి, నీకు ఈ మ్యారేజీవిషయంలో బోలెడంత జనరల్ నాలెడ్జివచ్చేసుంటుంది.

వె : అవునండి

శ : కాబట్టి నీకు నేను ఆవిషయం గురించి వివరించనవసరంలేదు. నువ్వు చాలా మంచివాడవని నాసదభిప్రాయం. చదువుకున్నావు అదిగాక ఒక్కో క్లాసుకి రెండూ మూడేళ్ళు పునర్విమర్శ చేసుకొని మరీ పాసు కావటంవల్ల నీకుచాలా పునాది బలం. పైబలం హెచ్చు మోతాదులోనే వుంటుంది. కాబట్టి నన్ను నువ్వు గౌరవించగలవనే అనుకుంటాను.

వె : మిమ్మల్ని గౌరవించడమా! ఏకంటే నాకు పూజ్యులెవరున్నారు నాన్నగారూ!

శ : అవునా! అందుకని నామాట మన్నించగలవని ఆశించవచ్చా! [రమణ తలూపుతాడు] అయితే, తక్షణంమీతిరుపతయ్య మామయ్య కూతుర్ని పెళ్ళాడేసెయ్యడానికి ఒప్పుకో.

వె : ఒప్పుకోవడానికేముంది నాన్నగారూ! మీమాటనేను కాదనగలనా!

శ : [ఆశ్చర్యంగా] ఆఁ ఒప్పేసుకొన్నావా? కొత్తఅయినా అభ్యంతరం చెప్పకుండా! అయితే నువ్వు సినిమాలు చూసి నేర్చుకొన్నది కొద్ది గానైనాలేదా!

వె : లేదు నాన్నగారూ. సినిమాలు ఎప్పుడూ చూడను. కూచుని వింటాను. అంతే!

శ : ఆహా! నీలాంటి సుపుత్రుడ్ని నాకు ప్రసాదించినందుకు నేను ఆ స్వామికి ఎంతయినా ఋణపడియున్నాను.

వె : [సమయందొరికిందని] – ఆ ఋణ విముక్తికి మనం తిరుపతి వెళదాం నాన్నా!

శ : తిరుపతా! నాయనా! భక్తిమనసులో వుంటే చాలదా? తిరుపతికి వెళ్ళి ఒక పంద ఖర్చు పెట్టు కొంటేనేగాని, ఋణవిముక్తి అని పించుకోదా? ఇలా యాత్రలకి పోయి డబ్బు పాడు చేసుకోడం ఎవరో పిచ్చివాళ్ళు చేసేపనిరా; మనలాంటి వాళ్ళకది తగదునాయనా!

స : [వస్తుండ] ఏడి, యిప్పుడా మిరియాలాగాడు వచ్చాడు మళ్ళా ఎక్కడికి పోయాడు?

వె : జానకిరామయ్యగారిని తీసుకురావడనికి వెళ్ళాడమ్మా

శ : నేనే వెళ్ళమన్నానుగాని విన్నావటే మన అబ్బాయి సద్బుద్ధి?

స : ఏ అబ్బాయికండోయ్ సద్బుద్ధి?

శ : వాడే!....నా మాటకాదన లేదు నేను చూసొచ్చాక సంబంధం వాడికి నచ్చింది

స : ఏ సంబంధం? తిరుపతి సంబంధమా?

శ : [సగర్వంగా] ఆఁ

స : ఆ పల్లెటూరి సంబంధమా?

ళ : ఆఁ

స : ఆ మెల్లకన్ను పిల్లా?

ళ : ఆఁ మరేవిటనుకున్నావ్? నామాట నిలబెట్టడంలో వాడు నాకంటే గొప్పవాడే

స : అవునట్రా, రమణా! ఆమెల్లకన్నుది నీకు నచ్చిందిట్రా!

మె : లేదమ్మా!

ళ : ఆఁ?

మె : నచ్చింది నాన్నగారూ

ళ : ఇంత సేపు ఎవరో మరో పిల్లను గురించి చెపుతున్నావ్?

స : మరో పిల్లా? ఎవరోయ్ ఆపిల్ల?

మె : ఆమేనండీ, మెల్లకన్ను పిల్ల [తల్లికి కాదన్నట్టు సైగచేస్తాడు]

స : [అర్థం చేసుకోలేదు] ఆపిల్లకూడా మెల్లకన్నేనట్రా?

మె : కాదమ్మా!

ళ : ఏమిటికాదు? మెల్లకన్ను వుండడం మాత్రం వాస్తవం.

మె : అవును వాస్తవమే నాన్నగారూ.

ళ : అయినంతలో సీకాంపేం మునిగిపోయిందే, వాడు యిష్టపడుతూ వుంటే?

స : ఇష్టపడుతున్నాడు: పడడూ? వాడికంతా ఏంనూరిపోసారో, ఇప్పటి కప్పుడే వీడిలా మారిపోయాడు. ఇంతవరకూ నాకు ఆ పశువుల డాక్టరుగారి అమ్మాయి ఉమ గురించి ఎంతో యిదిగా చెప్పాడు.

శ : ఏ పశువుల డాక్టరు?

వె : ఆయనేనండీ! మొన్న వరదల్లో కొట్టుకొచ్చిన పశువు లన్నిటికీ ఫీజిచ్చు కోకుండా ఉచిత వైద్య సహాయం చేసిన డాక్టరుగారూ!

శ : ఉంటే? ఆయన అమ్మాయి గురించి ఏదో చెప్పావట?

వె : అహా, ఏంలేదూ, ఆ అమ్మాయికి తిరుపతిలో పెళ్ళిచేస్తున్నారట?

స : తిరుపతిలోనా? ఎవరికిచ్చి? వాళ్ళనాన్నగారు మీకిస్తామని అన్నారని ఇందాక చెప్పావుకదా?

వె : అవుననుకో

శ : ఏమిటోయ్ ఆ అవుననుకొనేది?

వె : అదేనండి. ఆయన ఆ అమ్మాయిని నాకిద్దామని అనుకున్నారట

శ : ఆఁ!?

వె : (తల్లికి అర్థంకాకండా) కాని నేను refused· I said my father looking another match for me. My word is what a word, my father word is వర్డేవర్డు. Therefore he looked another match and and making marriage at. Tirupati to his daughter. (ఈ భాష తండ్రికీ అర్థంకాదు)

స : ఏవిట్రా నువ్వనేది? ఆ వాగుడేదో తెలుగులో వాగు నాకు కాస్త తెలిసేడుస్తుంది.

వె : [తల్లికే వినిపించేటట్టు] అబ్బే! అదేంకాదమ్మా ఆ పశువుల డాక్టరు గారి పరపతి తిరుపతి వరకూ వ్యాపించడంవల్ల ఆయన దగ్గరకు తిరుపతి నుంచికూడా పశువులు వస్తున్నాయంటున్నాను.

స : ఏదో డాటర్ అంటున్నావు మ్యారెజి అంటున్నావ్?

వె : డాటర్ కాదమ్మా! డాక్టర్ 'మ్యారేజి మాచ్' అంటే క్రొత్త రకం ఇంజక్షన్.

శ : ఏమిటోయ్ ఆగుసగుసలూ?

వె : ఆఁ ఏఁ లేదండి; అమ్మకి ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నాను. అమ్మ అం టుంది—ఆ డాక్టరు చాలాగుడ్‌మాన్ అని.

శ : ఆఁ ఆఁ అడ్డమైన వాళ్ళ గుడ్డుసి మెచ్చుకుంటూనే బాకీలు ఇ-త వరకు బకాయిలు పడ్డాయి.

[రాముడు పరిగెత్తుకుంటూ వస్తాడు]

రా : సినబాబూ; సినబాబూ — [శతపతిని చూసి ఆగిపోతాడు]

శ : ఏంరా—అంత కంగారు పడుతూవచ్చావ్; కనిపించాడా?

రా : ఆఁ కనిపించారండీ;

శ : అడిగావా?

రా : లేదండి.

శ : లేదూ; హరిహరీ పీళ్ళతో ఎలా చావడంరా దేవుడా?

స : అబ్బ ఈవేళ శుక్రవారమండీ;

శ : నీ శుక్రవారం మండిపోనూ; ఈ కొంపలో ఒకడిని మించి పురోక డున్నాడు....ఒరే ఆవాలూ; నీతో ఏం చెప్పానురా?

రా : మర్చిపోయానండీ—

శ : హరి, హరీ

రా : ఆయన్ని చూడగానే నరాలు లాగేసినై. కాళ్ళు సుట్టుకుపోనై. కళ్ళు బైర్లుకమ్మినై. ఒళ్ళు తిరిగింది.

స : ఎవర్రా?

రా : మన సింగినాదం సోవుఁలోరు.

స : సింగినాదం సాములెవర్రా?

ర : ఆరేనండి;మన తిరుపతయ్యగోరు.

క : తిరుపతా?

స : తిరుపతయ్యే?

వె : మామయ్యే?

ర : అవునండి

(తిరుపతి ప్రవేశం. అప్పుడే రైలు దిగినట్టువుంటాడు. రమణ. రాముడు జారుకుంటారు ఇట్లోకి. కాని, తిరుపతి వారితో ఏం మాటేడస్తాడో అని తలుపు చాటునుంచి వింటూంటారు)

తి : అప్పుడే ఉప్పందించేశాడూ? (చేతిసంచి కిందపెడతాడు. గొడుగు బల్లమీదపెడుతూ) ఆ పీది మొదట్లో చూశాడు. ఎక్కడికిరా పోతున్నావ్? అంటే ఏదో భూతాన్ని చూసినట్టు చూసి వెనక్కి అదే పరుగు లంకించుకున్నాడు.

స : ఇప్పుడేనా రావటం అన్నయ్యగారూ? వదినావాళ్ళూ క్షేమమా?

తి : ఆ క్షేమమే తల్లీ—అదే క్షేమం!

క : ఏమిటోయ్ తిరుపతీ! ఏవిటి కథ ఇలా దిగబడ్డావ్?

తి : ఆఁ ఏంలేదూ—కోర్టు పనిమీద వచ్చాను వచ్చి యిలా ఓసారి చూసి పోదామని.

క : చూసి పోవడానికైతే ఓ గంట పోయాకే రాలేకపోయావ్?

తి : అలానే అనుకున్నానోయ్ శతపతీ! కాని, ఈ రైళ్ళకు అతితెలివి హెచ్చయి పోయి కాస్త పెందరాళే కొట్టుకొచ్చేస్తున్నాం.

క : అవును మరి, సరిగ్గా భోజనాల వైంకు అందించాలికదూ?

స : మీరు లేవండి అన్నయ్యగారూ—కాళ్ళు అవి కడుక్కోండి.

శ : కాళ్ళకేం తొందరొచ్చిండిలే అవతలేదో కోర్టు పనిమీద అర్జంటుగా వొచ్చానంటూంటే అతను!

తి : [ఒకమూలకి వెళ్ళి. చెప్పులు విడిచిపెడుతూ] ఆఁ అర్జంటంటే అంత అర్జంటేం లేదులే; కోర్టుకి రేపు వెళ్ళాలి.

శ : చచ్చాం పో! రేపటి కోర్టుకి ఈ పేళే వొచ్చేశావన్నమాట!

స : అయితే ఈరెండు రోజులూ యిక్కడే ఉండండి అన్నయ్యగారూ!

శ : ఆ,ఆ ఇక్కడే వుంటాడులే. మరి అతనికి మనకంటే దగ్గరి వాళ్ళెవరున్నారు ఇక్కడ (తిండి పెట్టడానికి? అనిచేత్తో సైగచేస్తాడు.)

తి : మీరంతగా అంటే వుంటానులెండి—కోర్టుపనులన్నీ ముగిసేవరకూ వుంటానులెండి.

శ : కోరుపనులన్నీ ముగిసేవరకూనా? ఎన్నాళ్ళకు స్వామీ ఆపనులన్నీ ముగిసేది?

తి : ఆఁ ఏముంది? కోర్టులసంగతి నీకేంతెలియంది కాదుగా బావా! ఈవేళ ఒక పాయింటు విచారిస్తారు; మరోనాటికి వాయిదా వేస్తారు. ఇలా వాయిదాలకు పైవాయిదాలువేసి కనీసం పక్షం దినాలైనా ప్రాకుతుంది.

శ : పక్షందినాలేంఖర్మ, నెలదినాలే కానీయ్!

తి : నెలజినాలు పట్టినాపట్టవచ్చు....సరేగాని అబ్బాయేడీ! (వెంకట రమణ తలుపుచాటున కనిపించకుండా దాగుంటాడు)

స : ఇంతవరకూ ఇక్కడే వుండాలి. లోపలికి వెళ్ళినట్టున్నాడు. మీరు స్నానానికి లేవండి.

తి : ఈమధ్య కాస్త వంట్లో అదోలా వుంటోందమ్మా! కాసిని వేణ్ణీల్లు మరగపెట్టు.

శ : వేణ్ణీళ్ళెందుకయ్యా. వంట్లో అదోలా వుంటే. నీళ్ళుపడి చర్మం పదునెక్కి పడిశంపడితే అది ఏ న్యూమోనియాలోకో దింపుతుంది. ఒసేవ్—తిరుపతికి ఈవేళ భోజనం కూడా పెట్టొద్దులే! ఒళ్ళు లంఖణం చేస్తే ఆవంట్లో ఇదంతా ఒక్క వూపున వొదిలి పోతుంది.

స : అదేవిటండీ, మీరు మరీ యిదిగా?

శ : మరీ యిదిగానా. నీ మొహం! రేపు కోర్టుకి హాజరు కావల్సిన మనిషి స్నానాలు చేసి, ఎంగిళ్ళు పడితే వళ్ళేమన్నా తన స్వాధీనంలో వుంటుందంటే! అసలే కోర్టు వ్యవహారమాయె, సాక్ష్యాలు చెప్పే టప్పుడు కాస్త కాళ్ళల్లో సత్తువ సన్నగిల్లితే, నోట్లోనుంచి పెగిలే మాటైనా పెగలదు — ఏమంటావు దీన్ని?

తి : అవునవును శతపతి అన్నమాటకూడా నిజమేనమ్మా! కాని స్నానము లేకపోయినా ఒక్క ముద్దయినా చారు పోసుకొని మింగితే కాస్త వొంట్లో నీరసం ఉండదు.

శ : అహ, హా అలా అనకయ్యా. తిరుపతీ! జ్వరం పొలాపున్న వాళ్ళకు నీలానే చారు ముద్దల మీద భ్రాంతి పోతుందట! అసలే చింతపండు. అదిరక్తాన్ని విరిచేస్తుంది తెలుసా? కాళ్ళల్లో నిస్పత్తువకి తోడు యిక రక్తంకూడా విరిగిపోతే — ఎటుపోయి ఎటొచ్చినా ఇప్పుడో కొత్తరకం జబ్బులొస్తున్నాయి. పైలేరియా అట! అదేవిటో దానిదుంపతెగ, చారు అన్నం యిలా జిహ్వ కందగానే, మనిషిగుడ్లు ఇంతంత చేసి దొక్కొని ధామ్మని చస్తున్నారట!

స : అమ్మయ్యో!

శ : మరేవిటనుకున్నావ్. వెర్రిబాబుల ఈస్ఫుత్నిక్ యుగంలో జబ్బులు క్షణంలో వస్తున్నాయి. చావులు సెకన్లలో సంభవిస్తున్నాయి.

స : పోసి, పాలన్నా కొద్దిగా—

(ఆశగా తిరుపతి నోరు తడుపుకుంటాడు)

శ : చంపేశావ్! పాలసలు తాగకూడదే! పాలల్లోవున్న కొవ్వు పదార్థానికి ఈజబ్బులకు చుక్కెదరు. కొవ్వు అణువులలోన ఎలక్ట్రాన్లనేవి, ఈజ్వరం న్యూట్రాన్లతోకలిస్తే హైడ్రోజను బాంబంత వేడి ఉత్పత్తి అవుతుందట కడుపులో. దానిని కంట్రోల్‌చేసే శక్తి మన జఠరాగ్నికి లేదని ఈమధ్యే రష్యావాళ్ళు కనుగొన్నారు.

స : అయ్యబాబో! అయితే మీరివాళ మాటాడకుండా పడుకోవడమే మేలు అన్నయ్యగారూ!

తి : అవునమ్మా అవును. కిమ్మనకుండా కడుపులో కాళ్ళెట్టుకొని పడుకోవడం మంచిదమ్మా!

శ : ఆఁ నేనా జానకి రామయ్య దగ్గరకు పోయొస్తాను. నువ్వు పడుకోవోయ్ తిరుపతీ!....ఆఁ సత్యం!....అతనికి గాని ఏమన్నా పెట్టేవు. తిరపతీ! నువ్వుగాని పోపు వాసనచూసి కక్కుర్తి పడేవు. వస్తా. తలుపులు వేసుకోండి (పోతాడు)

తి : అమ్మా! శతపతి చెప్పింది నిజమంటావా!

స : అయ్యో! నిజమేకావచ్చండి! ఒకపూట భోజనం పెట్టడానికి యిలా అబద్ధమాడతారటండీ!

తి : అహాఁ, నాఉద్దేశం అదికాదమ్మా! .... సర్లే .... అదంతా నాఖర్మ (తనలో) ఈ సాయంకాలము చలికి దడిసి కాసిని పేణ్ణీళ్ళు పెట్టమన్నందు కింత గొడవయింది. అవున్లే స్వయంకృతాపరాధం.

స : సరే దుప్పటి తెస్తాను. మీరు కుర్చీలో చారబడండి అన్నయ్య గారూ: (వెడుతుంది)

(రాముడు వస్తాడు; వెనకాలే రమణకూడా అడుగులో అడుగు లేసుకుంటూ వస్తాడు. తిరుపతి తనలో తాను మాట్లాడుకొంటు న్నప్పుడు రాముడు చాలాసేపు రమణ చెవిలో ఏవేవో ఉపాయాలు చెపుతూవుంటాడు. రమణ వాడి ఐడియాలకు జోహార్లు చేసినట్లు వాడిని ఆప్యాయంగా భుజంతట్టి కరచాలనం చేస్తాడు. 'ఈ దెబ్బతో తిరుపతి పని ఫినిష్' అన్నట్టు సంజ్ఞచేస్తాడు. తదుపరి రెండు చీటీలు వేర్వేరుగా రాసుకొని అవి జేబులో పెట్టుకుంటాడు. రమణ లోపలికి పోతాడు. రాముడు మాత్రం తిరుపతి స్వగతాన్ని వింటూ నిలబడతాడు)

తి : రాత్రనగా బండెక్కాను. పైపైపోతుందని ఆదరా బాదరా నాలుగు మెతుకులు కొరికి బండిదగ్గరకొస్తే ఆముండాబండికాస్త రెండు వందలనల్భై నిమిషాలు లేటనిరాస్తే, మూడొందల అరవై నిమిషాల లేట్లోవచ్చింది. తీరా బండెక్కకూచుంటే ఒక స్టేషనులో గూడ్సు క్రాసింగని ముప్పావుగంటా, మరో స్టేషనులో వల్లకాడు క్రాసింగని మరో ముప్పావుగంటా, మరో అడవిలో ఆర్డ్రయివర్ కేదో తెగులొచ్చి కొంత ఆలస్యంచేసి-మొత్తం ఈ సాడే పాతిక మైళ్ళు పన్నెండు గంటలు నడిపించి తెచ్చాడు. తీరాకాస్త కడుపు చల్లబడుతుందని ఇక్కడకువస్తే, ఆళతపతి నాకేవో జుబ్బులు తగిలించి లంఖణాలు పెట్టించాడు ఏమిట్రా భగవంతుడా: నాకీ అగ్నిపరీక్ష:

రా : బాబయ్యా:

తి : ఎవరూ? జీలకర్రగాడా: రానాయనా: నువ్వేమిటి మోసుకొచ్చావు.

రా : నాపేరు జీలకర్రగాడు సింగినాదం సోవులూ అంటాగంటే నేను ఒప్పేదిలేదు.

తి : ఏంరా! నే నొఖ్ఖణంటేనేనా నీకు పౌరుషం ముంచుకొస్తుంది? వినీ్ని కొంపలో ఒఖ్ఖడైనా, ఒఖ్క నాడైనా మీ అబ్బా అమ్మా పెట్టిన పేరెట్టి 'రాముడూ' అని పిలిచారట్రా? (అమ్మగారు 'ఒరే మిరియాలూ' అన్నా నీకు పౌరుషంరాదు. ఆ శతపతి నిన్ను 'ఆవాలూ' అన్నా నీకు కోపంరాదు. ఆ వెంకటరమణగాడు 'ఒరే దనియాలూ' అన్నా నీకు ఏమీ అవదు. నేనంటేనట్రా నీకు పౌరుషం ముంచుకొస్తుంది?)

రా : అవునుబాబు — మీరు పైవోరు!

తి : నేను పైవాడనట్రా? నేను-ఈ తిరుపతి-ఈ శతపతి చెలెలిమొగుణి, నేను - పైవాడనట్రా?

వె : (చప్పున వస్తాడు) ఎవడు మామయ్యా నిన్ను పైవాడన్నది.

తి : వీడేరా, ఈ జీలకర్రగాడు.

రా : అదిగో మీరట్టాగంటే నేను సింగినాధం సోవులూ అంటా.

తి : ఆ అను! నేనీ యింట్లో ఓకుమ్మరి పురుగుకంటె నీచమైపోయాను.

వె : నీచమైపోయావని ఎవరన్నారు మావయ్యా?

తి : ఎవరో అనాలట్రా? చేస్తున్నది చాలదూ? మీనాన్న నాతో వియ్యమందడానికి బుజాలెగరేస్తున్నాడుగాని, ఒక్క పూట భోజనం పెట్టవలసొచ్చేటప్పటికి, నాకు లేని పోని రోగాలంటగట్టి లంఖణాలు చేయిస్తున్నాడు.

వె : నీకేంఫర్వాలేదు, నేను భోజనం పెట్టిస్తాగా-కాని ఏవిటి మామయ్యా! ఇప్పుడేదో వియ్యమందడానికి అంటున్నావ్? ఏవిటి?

తి : అదేరా, మాపుల్లి లేదు_అదేరా సీపెళ్ళాం

వె : నా పెళ్ళామా?

తి : ఆఁ పెళ్ళామంటే యింకెంత, మరొకటి రెండు నెలల్లో అయిపో తుంది_ అసలు అది పుట్టగానే సీకిచ్చి చేయాలని నేనూ, మీనాన్నా, మీఅత్తా ఒకదగ్గర కూచుని అనుకున్నాం.

వె : నాన్న ఒప్పుకున్నాడా?

తి : అవున్రా, ఒప్పుకున్నాడు.

ర : ఎప్పుడు బాబయ్యా?

తి : వీడిపెళ్ళాం పుట్టినపుడే.

వె : కాని ఇందాకనే అన్నారు నాకేదో పళువులడాక్టరు కూతురునిచ్చి పెళ్ళి చేస్తానని (రాముడుతో) ఏంరా అనలేదూ?

ర : అవునండి. ఇందాకిందాకే అన్నారు_తర్వాత మీరొచ్చారు.

తి : వర్ధి. మొన్ననేగా మీనాన్న నా రిప్లయికార్డుకి సమాధానమిచ్చాడు.

ర : ఏవఁనిబాబూ?

తి : పుల్లమ్మని తప్పకుండా వీడి కిచ్చి చేసుకుంటానని

ర : అయితే బోల్తా పడ్డారు.

తి : నేనా?

వె : అవును మామయ్యా! ఆ పళువుల డాక్టర్‌తో ప్రధానంకూడా చేసే శారు.

తి : ప్రధానం కూడా చేసేశారా?

ర : అవునుబాబయ్యా!ఆళ్ళింటి దగ్గర్నించిప్పుడే పెంకాయా,పట్టాకూడా తిరిగి తెచ్చా. నా మాటబిద్దమైతే అమ్మగార్నడగండి?

వె : అవును మామయ్యా. అమ్మనడుగు కావాలంటే?(కేకేస్తూ)-అమ్మా!

స : (దుప్పటి తీసుకు వస్తుంది) ఏవిట్రా?—అదే ఏవిటన్నయ్యగారూ! అలా నిలబడే వున్నారు, పడుకోకుండా?

తి : ఏవిటి పడుకోవడం, నాబొంద! ఇదినిజమా?

స : ఏవిటి?

ర : ఇందాక ఒక కొబ్బరికాయా, అరడజను అరటిపళ్ళూ తేవడం?

స : అవును వీడే తెచ్చాడు – ఏం? (తిరుపతి ఆశ్చర్యపోతాడు)

వె : అహ ఏంలేదు. ఇహ నీవెళ్ళమ్మా—(సాగనంపబోతాడు)

స : వెధతాగాని, ఆయనకు జబ్బుచేస్తుంది; ఈదుప్పటి కప్పుకోసియ్—(దుప్పటి తీసుకొని లోపలికి పంపేస్తాడు)

తి : (తేరుకొని కోపంగా) దుప్పటి నాకొద్దు కప్పవలసింది (ఆపై వేపు దూకుడుగా వెళ్ళబోతే రాముడు ఆపేస్తాడు)

వె : (కుర్చీమిద దుప్పటిపారేసి) ప్రమాదం మామయ్యా?

తి : ఇంతకంటె ఘోరమైన ప్రమాదమేముందోయ్? అంతా మోసం. నన్నామోసంచేసే.? కోర్టు పక్షి తిరుపతయ్యనా మోసంచేసేది?!

వె : అలా ఆవేశ పడతారెందుకుమామయ్యా? నేను నీపక్షమైనపుడు మీరు నాన్నగారిగురించి ఆలోచించాల్సిన పనిలేదు.

ర : అవును బాబయ్యా! ఉమాపతి బాబుగోరికి (రమణను చూపిస్తూ) మీ పుల్లమ్మ గోరంటే బోలెడంత ఇష్టం.

తి : ఎవర్రా, ఆ ఉమాపతి?

వె : నేనే మామయ్యా! నాపేరే అలా మార్చుకున్నాను. మనింటో అందరి పేర్లూ ఆధునిక కవితలా అంత్యప్రాసలతో అందంగా

ధ్వనించాలని శతపతి కొడుకునైన నేను, నాపేరుని అలా ఉమా పతిగా మార్చుకున్నాను, మామయ్యా!

తి : ఒరే జన్మ నక్షత్రం చూసి మీనాన్న నీకాపేరెడితే, నీయిష్టం వచ్చి నట్టల్లా అలా మార్చుకోవచ్చట్రా!

వె : చిత్త నక్షత్రంలో జన్మించిన వాళ్ళకా ఎగ్జంప్షన్ వుంది, మామయ్యా! మీ అమ్మాయి పేరుగూడా పెళ్ళయ్యాక మార్చవచ్చు తెలుసా!

తి : మాపుల్లమ్మ పేరా!

రా : ఆవును బాబయ్యా! పల్లెపట్టుల్లో పేర్లెలా వున్నా ఫర్వాలేదు. కాని, పట్నం కొచ్చాక నాజూకుల్తో బాటు పేర్లు కూడా మారాలి

వె : అందుకని పుల్లమ్మపేరుని ఉమాదేవిగా మార్చేస్తాను. పెళ్ళాయాక నేనెలానూ భర్తనే కాబట్టి, నాపేరు ఉమాపతి అవుతుంది. ఒరే, ధనియాలూ! నువ్వు నీపేరు మార్చేసుకోవాలిరా!

రా : ఏమని సినబాబు!

వె : నీ భార్య పేరేవిటి!

రా : (సిగ్గు నటిస్తూ) లచ్మండి

వె : ఇంకేం, లక్ష్మికి మొగుడివి కాబట్టి లక్ష్మీపతివి.

తి : ఒరే, మీపేర్లు మండిపోనూ, నామాట వినండ్రా!

వె : చెప్పు మావయ్యా!

తి : నీకు మా పుల్లమ్మ యిష్టమేనా!

రా : అబ్బ పేరు మార్చండీ-ఉమాదేవి అనండి

వె : అవును మామయ్యా! పేరు మార్చు. వినడానికి అదోలావుంది

తి : కాని, అది మా అమ్మ పేరురా!

రా : కాని, సినబాబుగారు యిప్పుడు పెళ్ళాడేది మీ అమ్మాయిగారిని బాబూ! కాబట్టి మార్చెయ్యడమే మంచిది.

తి : సరే మార్చు మొగుడు వయ్యాక నీమాట చెల్లకపోతే నామాట చెల్లుతుందా?....ఆ యిష్టమేకదూ?

వె : ఎవరు మావయ్యా?

తి : మా పుల్ల_అహా_ఏంపేరన్నావ్?

రా : ఉమాదేవి

తి : ఆఁ. ఉమాదేవి

వె : అయితే యిష్టమే మామయ్యా! 'చచ్చినంత యిష్టము.' నేను ఉమను తప్ప మరొకర్ని పెళ్ళిచేసుకోను. ఆమె లేనిది నాకీ యూని వర్సే లేదు. మామయ్యా! ఆమెకోసం నేను, నాకోసం ఆమె పుట్టాం మామయ్యా! మావఁయ్యా! నీకు పుణ్యముంటుంది! నీ చేతులు మీదుగానే నాకు ఉమనిచ్చి పెళ్ళి చెయ్యి మావయ్యా! (కాళ్ళమీదపడిపోతాడు)

తి : (లేవనెత్తుతూ) లేనాయనా! నాకు పుల్లమ్మొకటి _ ఆఁ ఉమొకటి _ నువ్వొకటీనా? ఒరే నాయనా పెళ్ళయ్యాక నువ్వు కొడుకులేని లోటు తీర్చాలి.

వె : అదెంత మావయ్యా! ఉమను పెళ్ళాడాక నేను నీకు కొడుకు మల్లే మసలుకుంటాన్లే మామయ్యా!

రా : కాని సినబాబూ! అయ్యగారొప్పుకుంటారా?

వె : ఆయన కసలా ఈపెళ్ళి విషయం తెలియనిస్తే నేమిట్రా?

తి : ఆఁ, పెళ్ళి శతపతికి తెలియకుండానే జరగడమా?

రా : అవును బాబయ్యా!

వె : తెలిస్తే ఆయన ఒప్పుకుంటాడనే? మావఁయ్యా! నామాటవిను. ఉమను చేసుకొనేందుకు అమ్మ ఒప్పుకుంది. నాకూ యిష్టమే. కాని నాన్నకు ఇష్టం లేదు. నాన్న సంగతి నీకు తెలియంది కాదు.

తి : ఎందుకు తెలియదురా. బాగా తెలుసు! ఒక ముద్ద పడేసేందుకు ఎదుటి వాడికి లేని జబ్బులు అంటగట్టి పిసినిగొట్టని బాగా తెలుసు.

వె : అవునా! అందుకని మనమీపెళ్ళి రహస్యంగా జరిపెయ్యాలి.

తి : రహస్యంగానా? రహస్యాని కిడేమన్నా పెళ్ళనుకున్నావా, బొమ్మ లాటనుకున్నావా?

రా : అదేమో! ఏమైనా, ఉమమ్మగోరి పెళ్ళి సినబాబుతో జరగాలంటే రహస్యంగానే జరిగిపోవాలి.

వె : పెళ్ళి ఇక్కడ జరిగినా, మివూళ్ళో జరిగినా లాభంలేదు.

తి : మావూళ్ళోనూ జరక్కూ, ఇక్కడా జరక్కూ మరెక్కడ జరగాలం టావ్?

రా : తిరుపతిలో బాబయ్యా

తి : తిరుపతిలోనా? మికేవన్నా మతిపోతోందేవిట్రా? పెళ్ళి తిరుపతిలో జరిపించేసేందుకు నేనేం దరిద్రుణ్ణి, గతిమాలిన వాణ్ణి అనుకున్నా రట్రా?

వె : అపచారం! స్వామి సన్నిధిలో వివాహాలు జరపడం దరిద్రులకూ, గతిమాలిన వాళ్ళకూ, ఆచారము మావయ్యా. నేనా ఏడుకొండల వాడి దయవల్లనేకదా కలిగాను మావయ్యా.

రా : మీపుల్లమ్మగారుకూడా ఆ అలివేలుమంగ తాయరమ్మ సల్లని చూపు వల్లే కలిగిందికదా?

వె : అలాంటి కృతజ్ఞతను మరచి, స్వామినే కించపరుస్తున్నావు

రా : కళ్ళు పోతే బాబయ్యా!

వె : కాళ్ళు పడిపోతే మావయ్యా!

రా : పళ్ళూడి పోతే బాబయ్యా?

వె : వొళ్ళు చల్లబడిపోతుంది మావయ్యా!

రా : కబోదై పోతారు బాబయ్యా!

వె : కుంటివాడివై పోతావు మావయ్యా!

తి : ఆగండ్రా ఆగండి. ఒరే రవణా! ఊరుకోండ్రా తప్పయి పోయింది- (లెంపలు వేసుకొని స్వామి పాటోదగ్గరకు వెడతాడు)-ఏడుకొండల వాడా - వెంకటరమణా! నేనెరక్క చేసిన తప్పులన్నింటిని మాపు చేయరా రమణా! ఏడుకొండలవాడా! నీ చల్లని చూపుతో, నీప్రసాదంగా జన్మించిన పిళ్ళిద్దరికి నీసన్నిధిలోనే వివాహం చేస్తాను! సరా? (వచ్చి) ఒరే రమణా! దేవుడితో చెప్పుకున్నాన్రా. ఇహనేం నీకు ఫర్వాలేదురా! దాసుని తప్పులు దండం సరి. నువ్వు చిన్నవాడివైనా నాకు కనువిప్పు కలిగించావురా!

రా : ఆ ఏడు కొండలోడే సమయానికి సినబాబు చేత ఆమాటలని పించాడు బాబూ!

తి : అవున్రా! సర్వాంతర్యామి. భక్తుల తప్పులు వెంటవెంటనే దిద్దిస్తుంటాడు.

వె : అవును మావయ్యా! అసలు నాకీ అయిడియా కలక్కపోను! మొన్నరాత్రి ఏమయిందో తెలుసా?

తి : ఏమయింది?

వె : డామ్మని ఏడు కొండలవాడు కల్లో కనిపించాడు.

తి : ఆఁ ఆఁ ఆమాట ముందే నాతో చెప్పలేదేంరా నా చిట్టితండ్రీ!

రా : కల్లో కనిపించి ఏవన్నారో పూర్తిగా సెప్పండిబాబూ!

వె : ఆఁ కనిపించి అన్నాడుకదా—'ఒరే శతపతి కొడుకా ఉమాపతీ, నువ్వు వెంటనే మీ మామయ్య తిరుపతి దగ్గరకువెళ్ళి, నామాటగా చెప్పి ఉమను నాసన్నిధికి తీసుకువచ్చి నా సమక్షంలో పాణిగ్రహణం చెయ్యరా' అని

తి : ఆ ఆఁ తర్వాత?

రా : ఆపళంగా సినబాబుగోరన్నారట—

తి : ఛఛ! నువ్వు నోర్మూసుకో—కలకన్నది వాడు

వె : అసలు నాకా కల వాడిమూలానే కలిగింది మామయ్యా!

తి : వాడిమూలాన కలగటమేవిట్రా?

రా : అంటే...: అంటే—సావులోరు బయట నేను పడుకునుంటే, నేనే సినబాబనుకొని నాకల్లో కనిపించి, ఓరీ శతపతికొడుకా ఉమాపతీ, నువ్వు వెంటనేపోయి మీమామయ్యతోచెప్పి ఉమను నాసన్నిధికి తెచ్చి పెళ్ళాడరా 'అంటే నేను అన్నానుగదా' సావులూ, సినబాబుని నేనుకాదు. అబాబు ఆగడలో పడుకున్నారని సూపిత్తే, ఇంటర్వెల్ నుంచి సావులోరు సినబాబు కలో కనిపించారు

తి : అవునవును. స్వామికి భక్తులంతా ఒకేలాగున కనిపిస్తారు కాబట్టి, పొరపాటుపడి నీక్కనిపించి వుంటారు.

వె : విను మామయ్యా! ఆపళంగా తర్వాత నేనన్నానూ—స్వామీ, ఉమ అంటే నాన్నగారికి బొత్తిగా యిదిగాలేదు. ఎలా?' అన్నాను

రా : (అంటే సావులోరు అన్నారుకదా) 'ఒరే శతపతికొడకా ఉమాపతీ! నువ్వు స్వాతంత్రించరా! అన్నారు.

వె : (అంటే నేనన్నానూ) 'స్వామీ! నేను స్వతంత్రించి పెళ్ళాడ్డానికి తయారైనా పెళ్ళంటే మాటలాస్వామీ! మాటలుకావాలి' అన్నాను.

తి : మాటలకేం కొదువరా-కొండంతటి స్వామి సీపాలిట వుండగా! (రాముడు, రవణ ముఖాలు చూసుకొంటారు వాళ్ళ పాచిక పారటం లేదని)

రా : అహహ! సావులోరు మళ్ళీ అన్నారూ 'ఒరే శతపతికొడుకా ఉమాపతీ! నువ్వు నావరాన్నే పుట్టావు. తిరుపతికూ[illegible]అలివేలు వరాన్నేపుట్టిండి-కాబట్టి మీరిద్దరూ నాకొక్కటే. అందువల్ల మగోడు డబ్బుకి యిదవుతూవుంటే ఆడకూతురు అడ్డంపడి ఆదుకోవచ్చు అన్నాడు

వె : అంటే, నేనన్నానూ - స్వామీ! ఆడపిల్ల పుల్లమ్మెలా అంతడబ్బు సాయం చేయగలదు ఈపెళ్ళికి! అన్నాను

రా : ఒరే శతపతి కొడుకా ఉమాపతీ! నువ్వెక్కడో పిచ్చోళ్ళాగున్నావు తండ్రాస్తి కూతుర్ది కాదా! అందువల్ల ఈ పెళ్ళికయ్యే రెండుప్రక్కల ఖర్చూ తిరుపతయ్యే భరిస్తాడు.

తి : ఉభయపక్షాల ఖర్చులూ నేనే భరించాలా!

వె : అని నేననలేదు మావయ్యా! ఏడుకొండలవాడన్నాడు.

రా : అవును బాబయ్యా! ఆ వడ్డికాసులోడే అన్నాడు.

తి : ఒరే! స్వామి అలా అని వుండడురా. మీరే మాట కే మాట విన్నారో!

వె : లేదు మామయ్యా! నేను మర్చిపోతానేమోనని కాగితం మీద కూడా రాసిచ్చాడు (జేబులో కాగితం తీసి అందిస్తాడు)

తి : ఎవరు స్వామీ?

రా : అవును బాబయ్యా! సావులోరు చెబుతూవుంటే సినబాబుగోరు రాసుకొన్నారు.

తి : (చదువుతూ) ఈ పెళ్ళికయ్యే ఉభయ ఖర్చులూ తిరుపతయ్యే భరిస్తాడు ... (ఫొటో వేపు చూసి) స్వామీ, ఇది నీకు తగునా? పిల్లలు [illegible] కదటండీ వుంటా? ఆ మైనా పరాయిదా? ఆ అలివేలు మంగమ్మ సంతానవేకదా?

వె : నువ్వలా వెనకముందులాడితే ఆ స్వామికేకాదు, అలివేలమ్మకూడా ఆగ్రహం వస్తుంది. మావయ్యా!

రా : ఆపళంగా ఆ పైన కళ్ళుపోతై బాబయ్యా!

వె : ఆ పైన తరువాత కాళ్ళు పడిపోతై మావయ్యా!

రా : ఆపళంగా కళ్ళూడిపోతాయ్ బాబయ్యా!

వె : తరువాత వళ్ళు చల్లబడిపోతుంది. మావయ్యా

తి : ఆగరా ఆగు! కాని ఉభయపక్షాలఖర్చులంటే మాటలా! కనీసం కట్నం కాసికలు పోను ఎంతతక్కువలో తక్కువ చేసుకొన్నా మరో పదివేలు వరకన్నా అవుతుందా?

వె : ఏవిటి మావయ్యా సణుగుడు? నేపోతున్నా. సరే! నాకు పాతిక వేలు కట్నంయిచ్చి, ఉభయపక్షాలఖర్చులు పెట్టుకుంటానన్న నాన్నగారు తెచ్చిన సంబంధానికే ఒప్పేసుకుంటాను.

తి : ఎవడ్రా వాడు పాతిక వేలు యిచ్చి ఉభయపక్షాలఖర్చులూ భరిస్తానన్న మొనగాడు?

రా : అరేనండీ, ఆ గొడ్లకాడ్డకు పాతిక పేలిస్తానంటే, ఏభై ఎకరాలు స్థిరాస్తి గలిగిన ఈతిబాధపడే అంత తక్కువ వాడనుకున్నావా?

వె : మరి నాన్న అలాగే అనుకుంటున్నాడు.

తి : అనుకోడూ? అనుకుంటాడనుకుంటాడు. తీసుకోమ్రా ఏభై వేలు కట్నం యివ్వడమే కాకుండా ఉభయపక్షాల ఖర్చులేగాక చతుర్పక్షాల ఖర్చులూ నేనే పెడతాను—రమ్మను. ఏగొడ్లకాడ్డక్ వాస్తాడో నాకు పోటీగా, నువ్వు కోరుకోరా అల్లుడా నీకేంకావాలో? పెళ్ళిపెద్ద వారంలో చేయించేస్తా?

వె : అవును మావయ్యా. శుభస్య శీఘ్రం.

రా : పెళ్ళి తిరుపతిలోనే జరగాలి బాబయ్యా?

తి : ఆ అయిదురోజులూ తిరుపతి కొండంతా కొనేస్తా?

వె : ఈపేళ శుక్రవారంగా, మేము ముందుగా తిరుపతి వెడతాం.

తి : రైట్

వె : నాకూ, అమ్మకూ ఈ దనియాలుకీ మూడురిటర్న్ టిక్కెట్లు తిరుపతికి కొనాలి.

తి : రైటో

వె : పెళ్ళికి నాలుగు పట్టు పంచెలు, నాలుగు కండవాలు.

తి : నాలుగెందుకురా, మీరు పంచెలు కట్టుకోరుగా — ఒక జతచాల్లే

రా : అదిగో బాబయ్యా! తగ్గిపోతున్నారు ఖర్చుకి.

తి : ఎవర్రా ఖర్చుకి వెనుతీసేది ? కట్టుకోడని చెపుతున్నా. పరే మర్రెండు ఎక్కువేసుకొని — అరడజను పంచెలు — తర్వాత.

వె : అరడజను చీరలు.

తి : డజనా?

రా : [వారిస్తునట్టు] బాబయ్యా!

తి : సరే, డజను

వె : డజను ఇన్టు నాలుగు నలభైఎనిమిది గొన్లు [సైజు వారీగా 13 ఏళ్ళు]

తి : గొన్లెందుకురా?

వె : తిరుపతిలో చాలా అనాధలుంటారు కదా — వాళ్ళకోసం.

తి : ఊ, సరే.

వె : [రాముడుతో రహస్యంగా] ఒరే! డాక్టరుగారికి ఒక కొత్త స్టైల స్కోపు ప్రజెంటు చెయ్యాలి కదూ?

రా : అవును. ఒకగుండె గొట్టం.

తి : గుండె గొట్టం ఏవిటి?

వె : అదే, డాక్టర్లు గుండెదడ చూస్తుంటారే — చెవుల్లో పెట్టుకొని అది.

తి : అదెందుకు.

వె : వెళ్ళేదసలే కొండప్రదేశం. అందులో అయిదుదినాలు పెళ్ళి. నీళ్ళు మారి జలుబు చేస్తుండిగా

రా : అందుకని సినబాబుగోరు దాంతో చూసి మండిస్తారు.

తి : సరే, ఇంకా—

వె : ఇంకా చాలా వున్నాయి మామయ్యా – ఏడిరా ఇందాక మనం రాసుంచిన లిస్టు?

రా : మీదగ్గరేవుంది

(రమణజేబులోనుంచి కాగితంతీసి తిరుపతికిస్తాడు)

తి : (చదువుతూ) అయిదు చక్రకేళీ గెలలు. వంద కొబ్బరికాయలెందుకు?

రా : పేరంటాళ్ళకు పంచిపెట్టడానికి.

తి : తిరుపతికొండమీద ఎందరు పేరంటాళ్ళుంటారురా?

రా : అపరాధం! కొండమీదున్న ఆడకోతులన్నీ ఆ ఏడుకొండలవాడిని నమ్ముకొని వున్న పేరంటాళ్ళే బాబయ్యా! లెంపలు వేసుకోండి.

తి : (వేసుకోడు చదువుతూ) రెండుతాన్లు పరికిణీగుడ్డ–

వె : (రాముడితో) ఉమ పెద్దచెల్లిళ్ళిద్దరికీ.

తి : రెండు తాన్లెందుకురా?

రా : ఉండాలి బాబయ్యా! అన్నింటికీ మీరిలా అడ్డం పడితే లాభంలేదు. ఆ లిస్టేం మేం తయారుచేసిందా? సాపులోరు చెప్పినట్టల్లా సినబాబు రాసినారు.

వె : అవును మామయ్యా!

తి : (ఒకసారి వాళ్ళిద్దరివేపు చూసిచదువుతూ) దజను ఇత్తడి బిందెలు; రెండు మంచాలు; నాలుగు తోలుపెట్టెలు; రెండు ట్రాయర్లు; రెండు నిలువుటద్దాలు; నాలుగుబీరువాలు అరడజను బర్మాచేకు కుర్చీలు; అరడజను ట్రేంకుర్చీలు; వంటింట్లోసామాను; ఒక మోటారు సైకిలు; ఒకరేడియో; ఒక రిస్టువాచీ–ఈ మోటారు సైకిళ్ళూ, రేడియోలూ స్వామిచెప్పినవేనా? ఆకొండమీదున్న ఏడుకొండలవాడికేం తెలుసురా రేడియోలసంగతీ, మోటార్లసంగతీనూ?

రా : అమ్మమ్మ! అలా అనకండి. ఈమద్దెన కొండమీదికి కార్లుకూడా పడ్డాయి.

వె : అవును మావయ్యా! దేవుని కల్యాణ మహోత్సవాలు లౌడ్‌స్పీకర్ల లోనే ఎనౌన్స్ చేస్తూవుంటే దేవునికి రేడియోలసంగతి తెలియ దంటారా?

తి : ఈ సరంజామా అంతా పదివేలవరకూ తేలిందికదూ?

రా : ఇంకా పదివేలు తక్కువే సెప్పారండి. ఇంకానయం ఆసావులోరు సెప్పిన వస్నీ రాస్తే తవరు కాషాయగుడ్డలు వేసుకొని పోదురు. సినబాబు దయదలచి — 'సామీ అంత అత్యాసకూడ'దని బ్రేకేస్తే ఏడుకొండలవాడు సరే అన్నాడు

వె : అవును మావయ్యా. నువ్వు త్వరపడాలి పైసోమవారమే పెళ్ళి.

రా : తవరు కోర్టుపనీ అదీ అంటే నాబంలేదు బంగారంలాంటి సంబందం. సంబందం లాంటి అల్లుడు.

తి : కోర్టు పనికేం తొందర లేదులే! ఆకోర్టు అక్కడే వుంటుంది. నేనూ ఇక్కడే వుంటాను. కాని యింత సరంజామా నిలబడ్డ ఖర్చంగా ఎలా తీసుకురాగలనురా?

రా : ఏమో: దేవుడు సెప్పాడు.

వె : సరే మావయ్యా. తిరుపతికి మూడు రిటర్న్ టిక్కట్లూ కొన్ని చీరలూ, పంచెలూ గుడ్డలూ తీసుకురా, చాల్లే ఆ మరి దారి ఖర్చు ఏమన్నా —

తి : అబ్బే — నాదగ్గ రెక్కడుందిరా ప్రస్తుతం పైకం? [జేబులుచూపిస్తాడు]

రా : అబ్బే! ఆమొల్లో యిక్కడా అక్కడా సూడండి బాబయ్యా వుంటాది. పల్లెటూరోళ్ళు సాధారణంగా జేబులో డబ్బెట్టుకోరు.

తి : నేనేమన్నా అబద్ధమాడుతున్నాననుకున్నావట్రా?

వె : అబ్బెబ్బె! నువ్వూరుకోరా ధనియాలూ! సరే ఎంతవుంటే అంత యివ్వు మావయ్యా!— (తిరుపతి కాసేపు సణిగి, ఒకప్రక్కకు పోయి మొలలోనుంచి కొన్ని నోట్లుతీస్తాడు. ఇదే అదుననుకొని రాముడూ, రమణా అతన్ని చుట్టుముట్టి డబ్బు లాక్కుంటారు)

వె : (లెక్కపెడుతూ)—అబ్బా! రెండువేలు.

తి : ఒరేఒరే! వెంకట్రమణా! ఆ రెండువేలూ కోర్టుకని తెచ్చాన్రా?

రా : కోర్టుకియ్యాల వెళ్ళరుగదటండీ?

తి : నువ్వు నోరు మూసుకోరా! ఒరేరమణా! మానాయనవుకదూ?

వె : అదేవిటి మావయ్యా, అంత పిసినిగొట్టుతనం. పోనీ గదా అని స్వామి చెప్పిన సరంజామాకు కన్‌సెషన్ యిప్పిస్తే నువ్వు ముష్టి రెండువేలు నాకు యివ్వడానికి యింత గొడవచేస్తున్నావ్! ఇంద తీసుకో నాకవసరంలేదు [నోట్లు యివ్వపోతాడు]

రా : అంతా ఆ ఏడుకొండలవాడి చయ! ఎల్లిరండి బాబు!

[రాముడు ఏదో ఘనకార్యం చేసినట్లు నిట్టూర్పు విడుస్తాడు]

[సత్యవతి వస్తుంది. వెనుకనే రమణకూడా వస్తాడు]

స : ఏవిట్రా మిరియాలూ మీరు చేసిన ఘనకార్యాలూ? — [అర్ధంకాక రమణ వైపుచూస్తాడు. రాముడు ఆమెను మన వాటం తెలీదులే అని సంజ్ఞ చేస్తాడు రమణ—]

రా : ఏంబమ్మగోరూ?

స : మనవాడు ఉమను పెళ్ళి చేసుకుంటానంటే తిరపతయ్య ఒప్పుకున్నాడా? ['జో'ననమని రమణ సైగచేస్తాడు]

ర : అవునమ్మా!

స : పైగా తిరుపతికి టిక్కెట్లు కూడా కొంటానన్నాడా?

ర : [రమణ సంజ్ఞ అందుకొని] అవునమ్మా గోరూ.

స : పెళ్ళికి కావలసిన సామానంతా తనే కొంటానన్నాడా?

ర : అవునండమ్మ గోరూ!

స : రెండువేలుకూడా యిచ్చాడా మనవాడికి?

వె : అవునమ్మా; నువ్వు నమ్మవేమిటి?

స : ఎలా నమ్మకం కలుగుతుందిరా? ఇన్నాళ్ళు నీకోసం తపించిపోతూ, నిన్నే నమ్ముకున్న మనిషి ఈవేళ యింత అకస్మాత్తుగా మారిపోయి, నీవు మరోపిల్లను తిరుపతికి వెళ్ళి చేసుకుంటానంటే, ఒప్పుకొని, ఖర్చులన్నీ కూడా భరిస్తున్నాడంటే, ఇదేమన్నా నమ్మదగ్గ విషయమేనా అని?

ర : [ఒకప్లానుతట్టి] అసలు సంగతి చెబుతా వినండమ్మగోరూ! సింగినాదం సోవులుగోరికి వూళ్ళో కోర్టుపనిలేదు. గేర్టుపనీలేదు. మనతోటి రాజీ చేసుకొనేందుకొచ్చారు.

స : రాజీకా? ఏం?

వె : పుల్లమ్మకి మరో సంబందమేదో వచ్చిందట!

స : వస్తే?

ర : ఆళ్ళు కోర్టేస్వారుట! ఒక్కడే కొడుకంట చమ్మిడీ కట్నమన్నా సరం లేదన్నారట!

వె : పైగా, వాళ్ళే పిల్లకు లక్షరూపాయలు యిస్తామన్నారట!

స : ఆఁ!!,

రా : దానికి తోడు వందెకరాలు, వెయ్యి తులాలు బంగారం కూడా పెడతా మన్నారట!

స : నిజం!

వె : నిజం! పచ్చి నిజం! అందుకుతోడు ఉభయపక్షాలఖర్చులూ, వాళ్ళే భరిస్తామన్నారట!

రా : అలాంటి సంబంధ మొదులుకొని మనలాంటిదానికి ఒప్పుకుంటా డటండీ సింగినాదం సోవులుగోరు?

స : అహా! మెల్లకన్నై తేనేం, అదృష్టవంతురాలురా ఆ పిల్ల.

వె : కాని. ఈవిషయం నాన్నకుతెలిస్తే కోపిష్టయి పరువునష్టం దావా వేస్తాడేమోఅని యిలావచ్చి నన్ను అడిగాడు.

రా : బాబుగోరికి ఉమమ్మమీద మనసుందని నేనే చెప్పాను. దాంతో ఆబాబు కొండెక్కిపోయి, 'ఆపిల్లనే పెళ్ళి చేసేత్తాలే. ఖర్చంతా భరించి! అన్నారు.

వె : ఈ విషయం పెళ్ళయిపోయేవరకూ నాన్నగారికి తెలీనివ్వకూడ దమ్మా!

స : ఆయనకు తెలీకుండా ఎలారా పెళ్ళి?

రా : తెలిస్తే ఇటు సినబాబుగోర్ని, అటు సింగినాదంగోర్ని సెర్మా లొలిసెయ్యరు.

వె : తిరపతయ్య ఎలానూ టిక్కెట్లూ, సామానులూ తెస్తాడు. అవ్వన్నీ పట్టుకొని మనం తిరుపతి చెక్కేదాం. ఆదివారం మంచిదట! డాక్టరు చెప్పారు! నాన్నగారు రాకముందే మనం బండెక్కిపోవాలి. ఇలా కేవలం మొక్కుబడి చెల్లించుకొనేందుకు తిరుపతి వెడుతున్నామని చీటీ రాసేద్దాం. తీరాకోడల్ని తీసుకొచ్చాక ఆయన కాదనగలరా?

స : ఏమో బాబూ, నాకంతా భయంగా వుంది.

రా : బయమెందుకమ్మగోరూ! ఆమాత్రేదో దొరలా కనిపెట్టారట అదే వేసుకోండి. బయం గియం అదేపోద్ది—డేనికన్నా ధైర్యే సాహసే లచ్మి అన్నారు.

వె : సరే నువ్వు పెట్టెలూ అవీ సర్దుకోమ్మా! (పంపించేస్తాడు) ఒరే ధనియాలూ!

రా : బాబూ!

శ : (వస్తూ) వెధవలు! అన్నీ అబద్ధాలు. అన్నీనాటకాలూ, ఒరే ఆవాలూ, (రాముడు, రమణ ఇంట్లోకి జారుకొంటారు—సత్యవతి వస్తుంది)

స : ఎందుకండీ ఆగావుకేకలు? ఇప్పుడేమయింది?

శ : ఏమయింది? పరువు నడివీధిని పడింది. ఏమే నువ్వు పేద్ద దేవుడి పూజలు అంటూ చేస్తున్నావుగదా! నీవు అబద్దాలు నేర్చావట?

స : అబద్ధాలా?

శ : ఆఁ పచ్చి అబద్ధాలు.

స : చాల్లెండి. అవి మాయింటా వంటాలేవు.

శ : ఓయబ్బో పౌరుషం! ఇందాక ఆ జానకిరామయ్యగురించి చెప్పిన మాటలు అబద్ధంకాదటే?

స : ఏ జానకిరామయ్య?

శ : ఇంతలోనే మర్చిపోయావూ? అవును నిజమెతేకదా జ్ఞాపకముండ డానికి.

స : అవును, అబద్ధమే చెప్పాను.

శ : అదే ఎందుకు చెప్పావూ అంట?

స : దేవుడి కోసం

శ : దేవుడి కోసమా! ఇదొకటి నేర్చారు బాగా! అబద్ధాలాడ్డం, అన్యాయాలు చెయ్యడం, ప్రజలసొమ్ము తినెయ్యడం_అదేమంటే దేవుడి కోసమని ఆ నోరులేని వాడి మీద తోసెయ్యడం! ఏమే,వాడు నిన్ను అబద్ధమాడమన్నాడట

స : [నిర్లక్ష్యంగా] అవును.

శ : అవునా? ఇదొక అబద్ధమా పైగా? ఆ జానకిరామయ్య దబ్బిస్తా డన్నావ్. ఎండలోపడి తలమాడిపోతున్నా లెఖ్ఖ చెయ్యకుండా వాడికోసం గాలించి చివరకు పట్టుకొని అడిగితే 'నేనలా అనలే' దని అతనుగోల!

తి : [వస్తాడు_ఒక చిన్నమూటతో] వచ్చేశానోయ్ అల్లుడూ!

శ : ఉద్ధరించావ్! [మూటని చూపిస్తూ] ఏవిటిదంతా?

తి : నీకనవసరం

వె : [చప్పున వస్తాడు] వచ్చావా మావయ్యా? మావయ్య బజారు కెళ్ళాడు నాన్నగారూ!

శ : బజారుకెళ్ళాడా! చాకలివాడింటి కెళ్ళాడా?

తి : ఎక్కడికి వెడితే నీకెందుకోయ్?

స : అవునండీ! ఆయన ఎక్కడికి వెడితే మనకెందుకు?

వె : (తిరుపతితో రహస్యంగా) నువ్వూరుకో మావయ్యా! ఘట్టిగా ఘర్షణపడితే మనకే ముప్పు.

తి : సర్లేరా (శతపతితో) ఆ_ ఏంలేదోయ్ శతపతీ! క్రితంసారి యిక్కడికి వచ్చినప్పుడు కొన్నిబట్టలు చాకలాడికి వేశానుకదా! అవి యిప్పుడు వాడిచ్చాడు.

శ : మంచిపని చేశాడు కాని, అలా వొచ్చేటప్పుడు హోటలుకుగాని వెళ్ళే వేమిటి?

తి : (కోపం రేగుతుంది)కాక?నువ్వు యింటికి వచ్చిన వాళ్ళందరికీ ఏదో జబ్బులంటగట్టి లంఖణాలకు సిఫార్సులు చేస్తూవుంటే కళ్ళు తేలేసుకొని చావమంటావా? హోటలుకే వెళ్ళొచ్చాను పాలుకూడా తాగొచ్చాను.

శ : మంచిదే. హోటల్‌పాలు పౌడరుపాలు కావటంవల్ల అందులో అంతగా ఎలక్ట్రాన్లు వుండవట! కాబట్టి ఆపాలు జ్వరము తగిలిన వాళ్ళు తాగినా ఫర్వాలేదని నిన్ననే అమెరికావాళ్ళు కనిపెట్టారని పత్రికల్లో వార్తలొచ్చాయి. అందువల్ల—

తి : ఆ నీ సలహాలనవసరమని నేనంటున్నాను (రమణతో)

తి : ఒరే అల్లుడూ! పెళ్ళికి కావలసిన సరంజామా అంతా చేకూర్చే భాను—నువ్వు—

వె : నువ్వుకాస్త మెల్లగా మాట్లాడు మావయ్యా!

[అంతవరకూ తలుపు చాటునుంచి ఈ సంభాషణంతా వింటున్న రాముడు, కిథ ముదిరి పోయిందని చప్పున వస్తాడు—]

రా : వంటింట్లో ఏదో చప్పుడు అవుతోందండమ్మగోరూ! [సత్యవతి పోతుంది]

శ : ఏంపెళ్ళోయ్! తిరపతీ?

రా : అదే బాబయ్యా! మన సినబాబుగోరి పెళ్ళికి కావలసిన సరంజామా?

శ : నిజం? నిజం?

తి : నిజం? నిజమున్నర?

శ : ఇంకా ఆవిషయం గురించి నీకు రాద్దామనుకుంటున్నానోయ్ ?

వె : అవును మావయ్యా! నాన్నగారు నీకింకా రాద్దామనుకుంటున్నారు.— [మెల్లగా తిరుపతి చెవిలో] మీసంబంధం యిష్టంలేదని.

తి : మధ్య ఈయనెవరోయ్ పద్దనడానికి, నుపిష్టపడుతూ వుంటే?

శ : ఎవరు వద్దంటున్నారు?

రా : అదే బాబయ్యా! ఆగొడ్డ డాకకేరు.

శ : మధ్య ఆయనెవరోయ్ వద్దనడానికి నాకొడుకు పెళ్ళికి? నేను చచ్చినా ఆ ఉమను మావాడికిచ్చి పెళ్ళిచెయ్యడానికి ఒప్పుకోను.

తి : ఒప్పుకోవూ? ఉమ పుట్టినపుడు నువ్వుచేసిన ప్రమాణాలు మరచావా? నాచెల్లెలి కిచ్చిన మాట మరచావా?

శ : ఉమగురించి నేను నాచెల్లెలికి మాటిచ్చానా?

వె : అవున్నాన్నా! మీరు మాటిచ్చారుకదూ ?

శ : పుల్లమ్మగురించి ('పుల్లమ్మ'మాట తిరుపతికివినిపించకుండా రాముడు 'బేర'మంటూ తేనుస్తాడు) మాటిచ్చానుగాని, ఉమనుగురించికాదే? (తిరుపతితో) ఇదిగో తిరుపతీ! నేనాఉమను గురించి మాత్రం వినదల్చుకోలేదు.

తి : వినదల్చుకోలేదూ? ఎలా వినదల్చుకోలేదో నేను చూస్తాను ఆరు నూ రైనా నూరు ఆ రైనా ఉమను పీడికిచ్చి పెళ్ళిచేస్తాను.

శ : ఉమనా? నీకేమన్నా మతిపోయిందా? విన్నారట్రా ఆమాటలు?

రా : కాని బాబుగోరూ! తిరుపతిబాబు సానా మంచోరండీ— ఆయనకీ బుద్ధిందుకు కలిగిందోగాని—

శ : ఎందుక్కాలుగుతుంది. ఇందాక అన్నం తినొద్దన్నానుకదా! ఆ ఆకలి పైత్యంలో అలాంటిమాటలనిపిస్తోంది. ఆపశువుల డాక్టర్ కూతురుగురించి మాట్లాడవలసిన అవసరమేముంది యిప్పుడితనికి?

వె : (తిరుపతితో రహస్యంగా) మావయ్యా! నీకు ఆ డాక్టర్‌గారి సంబంధం సంగతి తెలియగానే నాన్నగారికి కాస్త మతి భ్రమించింది. నువ్వూరుకో మావయ్యా!

తి : ఊరుకోవాలా? ఉమను చేసుకొంటానని మాటిచ్చి—

శ : అదిగో అదే వద్దంటూంట! ఏపశువోయ్ నీకు చెప్పింది — ఉమను చేసుకొంటానని మాటిచ్చానని?

తి : హరి! విన్నారా? విన్నారా?

వె : మావయ్యా! నామొహమైనా చూడు.

ర : [శతపతితో] బాబయ్యా మీరైనా కాస్త శాంతించండి

శ : ఏవిట్రా శాంతించేడు? అతనలా నోటికొచ్చినట్టల్లా వాగుతూవుంటే?

తి : ఇదిగో శతపతీ! వాగుడు గీగుడు అన్నావంటే జాగ్రత్త!

శ : ఏవిటి చేస్తావోయ్?

ర : బాబుగోరూ!

తి : నువ్వేంచేస్తావోయ్?

వె : మావయ్యా!

శ : ఇది నాయిల్లు; స్థానబలిమి.

ర : బాబయ్యా

తి : నేను కోర్టుపక్షిని; పరువునష్టం దావావేస్తే 'ర' నావేపు వస్తుంది.

వె : మావయ్యా!

శ : నువ్వడ్డం తప్పుకోరా!

తి : నువ్వులేరా అడ్డుగా.

శ : ఒరే. అడ్డుగా నిలబడరా! ఏంచేయగలదో చూస్తా.

తి : ఒరే నువ్వడ్డం తప్పుకోరా–ఏంచేస్తాడో నేనూచూస్తా.

వె : నాన్నోయ్—మావయ్యోయ్ (అరుస్తాడు)

ర : అదేవిటి బాబయ్యా! సినబాబు అలా అయిపోతున్నారు!

వె : ఆఁ, ఈ....ఏడుకొండలవాణ్ణి....ఒరే మూర్ఖులారా!
(తిరిపతీ, శతపతీ ఒకరిముఖాలొకరు చూసుకొంటారు)

ర : బాబయ్యా! సినబాబుకి సావులోరు పూనారు బాబయ్యా!

తి : అమ్మో ఏడుకొండలవాడే!

శ : ఎవరూ? నాస్వామే?

వె : అవున్రా; నేనేరా ఏడుకొండల వెంకటేశ్వరుణ్ణి....ఒరే మూర్ఖుడా!

శ : (తిరుపతితో) స్వామీ! నిన్నే పిలుస్తున్నాడు.

తి : నేను మూర్ఖుణ్ణికాదు .... స్వామిపేరూ నాపేరూ ఒకటి – స్వామి తననితాను మూర్ఖుడా అని సంభోదించుకోడు.

ర : నోర్మూసుకోండి (రమణవాణ్ణి పక్కకిలాగేస్తాడు)

వె : నోర్మూసుకోండి. ఇద్దరూ మూర్ఖులే!

తి : అవును స్వామీ–ఇంతవరకూ శతపతిక్కూడా ఆవిషయం తెలీదు.

వె : నోర్మూసుకోండి. మీ మీ మూర్ఖత్వాలతో నాకు అపచారం చేస్తున్నారు. ఘోరాపచారం!

● : ఘోరాపచారం చేసేది మీనాన్నేరా!

రా : అమ్మమ్మ ! ఇప్పుడు సినబాబు మనబాబుకాదు; ఆ ఏడుకొండలోడు బాబయ్యా; ఎంకటేసుడు. లెంపలేసుకోండి.

[తిరుపతి లెంప లేసుకొంటాడు. శతపతి గర్వంగా చూస్తాడు]

తి : స్వామీ! మాటిచ్చి తప్పిన వాళ్ళను శిక్షించడం నీధర్మంకాదా?

వె : అవును.

శ : అవునా? మాటివ్వకుండా మాటిచ్చినట్టు దబాయించే వాళ్ళను కూడా శిక్షించడం నీధర్మమే కదా?

రా : ఛట్! సావులోరికి మద్దెన మీరుపదేశాలు చేస్తున్నారేంటి?

వె : ఛట్! — [తిరుపతి, శతపతులతో] సర్వం తెలిసిన నాకట్రా మీరు సజెషన్నిచ్చేది.

రా : లెంప లేసుకోండి

తి :
శ : } [ఒకేసారి లెంపలు వేసుకుంటూ] తప్పయిపోయింద స్వామీ!

వె : నిజం చెప్పండి. మీ యిద్దరిలో, ఎవరిట తప్పు?

తి : శతపతిది!

శ : తిరుపతిది!

తి : నాదా?

శ : మరి నాదా?

తి : ముమ్మాటికి నీదే?

శ : నాలుగు మాట్లకీ నీదే.

రా : స్ ! ఏంటి కాకిగోల! ఒక్కొక్కరు చెప్పండి.

తి : నామాట వినండి స్వామీ !

వె : చెప్పు

తి : నాఉమను నీకిచ్చి పెళ్ళిచేద్దామని—

ర : సావులోరికా ?

తి : అదే ! ఈ శతపతికొడుకు వెంకట్రమణకిచ్చి చెయ్యాలని పుట్టిన నాడే మేమనుకున్నాం.

శ : ఒట్టిడి ! ఆ ఉమఎవరో నాకు తెలీదు స్వామీ ! నేను మాటిచ్చింది ఈ తిరుపతి కూతురు పుల్లమ్మ గురించి—

[రాముడు పుల్లమ్మమాట తిరుపతికి వినిపించకుండా చెపుతాడు]

వె : పిచ్చివాడా ! పేరుఏముంది ! ఉమన్నా — పుల్లమ్మన్నా ఒకటే ! ఉమే పుల్లమ్మ, పుల్లమ్మే ఉమ. నా వరప్రసాదం వల్లే కలిగారు వీరంతా.

తి : అలా బుద్ధి చెప్పు స్వామీ !

శ : కాని ఉమంటే ఆ పశువుల డాక్టర్—

ర : [మాట పూర్తి కానివ్వకుండా] పశువుకూడా దైవ స్వరూపవే బాబూ !

వె : ఆ పశువే తిరపతయ్యనుకో ; ఆ ఉమే అతని కూతురనుకో. ఆ పశువుతోనే నువ్వు వియ్యమందాలను కొంటున్నావ్ — అవునా !

శ : అవును స్వామీ !

ర : అయినప్పుడు పేరులో ఏముంది ! పుల్లమ్మపేరే ఉమగా మార్చుకోండి.

తి : నువ్వు నోర్మూసుకోరా, స్వామికి కోపం వస్తుంది.

వె : నాకు కోపంరాదు వాళ్ళు కూడా నాకు గురుతుల్యులు.

శ : అవునుస్వామీ ! భక్తులకుకూడా భగవంతుడు శిష్యుడవుతాడని విన్నాను.

వె : కాని నువ్వుమాత్రం కావడంలేదు.

శ : అవుతాను స్వామీ! అవుతాను. మీరు చెప్పినట్లల్లా నడుచుకొంటా.

వె : అయితే పిను. నువ్వు తిరుపతయ్య కూతుర్ని నీకొడుక్కిచ్చి పెళ్ళి చేసేందుకు ఒప్పుకో.

శ : ఏనాడో ఒప్పుకున్నాను స్వామీ! కాని ఈ తిరుపతే—

రా : ఎనకటివన్నీ తవ్వకండీ బాబూ! సావులోరికి కోపమొస్తుంది.

వె : నేనడిగిన దానికి సమాధానంగా 'ఊ' అని సాగదియ్యకు.

శ : చిత్తం స్వామీ!

వె : ఆపెళ్ళి తిరుపతిలోనే జరగాలి.

శ : చిత్తం స్వామీ!

తి : కాని, అతను పెళ్ళికి రాకూడదని అంక్ష విందిచుస్వామీ. లేకపోతే అక్కడ కూడా మతిభ్రమించి అల్లరిచేస్తాడు.

శ : విన్నారాస్వామీ! అతని మాటలు? నాకొడుకు పెళ్ళికి నేను లేకుండా ఎలాసాధ్యం స్వామీ?

వె : అదిసాధ్యమే—నా అజ్ఞ.

శ : స్వామీ!

రా : తిరకాయించకండి బాబయ్యా—సావులోరికి కోపం వొస్తాది.

శ : చిత్తం స్వామీ!

వె : ఇకనువ్వు—తిరుపతీ! టికెట్లు తెచ్చావా?

తి : చిత్తంస్వామీ! (రాముడు టికెట్లు తీసుకొంటాడు]

శ : ఎక్కడికి టికెట్లు?

వె : నాసన్నిధికిరా! తిరుపతికి ఉభయఖర్చులూ తెరుపతే భరిస్తున్నాడు.

శ : తిరుపతే! ఉభయఖర్చులూ? ఆమాట ముందే చెప్పలేదేంరా?

ర : ఛట్ సావులోరు!

వె : (రాముణ్ణి వారిస్తూ) ఛట్ ప్రయాణం ఈవేళే - ఒరే తిరుపతీ.

తి : స్వామీ,

వె : నువ్వు వెంటనే తిరిగి నీఊరెళ్ళిపో,

తి : మళ్ళా నీసన్నిధికి ఎప్పుడు రమ్మని సెలవు?

ర : సావులోరి ఆజ్ఞ అయినపుడు.

తి : పెళ్ళెప్పుడు జరుగుతుంది.

ర : ఎలుండాదారం

వె : ఛట్ .... (తిరుపతితో) నేను కార్డు రాస్తాగా మావయ్యా!

తి : నేను మీమావయ్యను కాదు స్వామీ!


ర : సావులోరికి తెలుసుబాబూ! మీభక్తికి కరిగిపోయి ఆతనమయంలో అలా నోరు జారిపోయారు.

వె : అవును. ఇహ నువ్వు తక్షణం వెళ్ళిపోయి పెళ్ళికి కావలసిన సరంజామా తయారు చేసుకో. ఉత్తరం అందేవరకూ ప్రయాణం కావద్దు. మాటతప్పితే తల బద్దలవుతుంది

(రమణ ధామ్మని కుర్చీలో కూలిపోతాడు. శతపతి కంగారుగా సత్యవతిని పిలుస్తాడు)

శ : ఒసేవ్! రావే (సత్యవతి వస్తుంది. అందరూ కంగారుగా వెంకట్రమణ కుర్చీచుట్టూ తిరుగుతూ వుండగా-)

[-తెర-]



మనిషి చావకూడదు

(కాటిక)

1965 లో ఈ నాటిక ఆంధ్రనాటక కళాపరిషత్ నాటకోత్స వాల్లో ప్రదర్శించినపుడు ఉత్తమ రచనకు, సీత పాత్రధారిణి శ్రీమతి పార్వతికి బహుమతులు లభించాయి. ఆనాటి నటీనటవర్గం.

శ్రీనివాసులు : ఇ. ఎల్. నరసింహారావ్ B. A; L L. B

రామచంద్రరావ్ : జె. వి. సుబ్బారావ్ B. A; L L .B

హనుమంతరావ్ : జె. ఎల్. నరసింహారావ్
B. com; L L. B.

సుబ్బరాజు : డి. సోమేశ్వర్రావ్

సీత : శ్రీమతి పార్వతి

దర్శకత్వం : సి. శ్రీరాములు B. com.

సంగీతం : ఎమ్. మురళీమోహన్ B. A (Hons)

ప్రదర్శన :

విద్యానగర్ కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్,

సినిమాల్లో చేరాక నాటక రచనను
పూర్తిగా విస్మరించేశానని
కోపంతో అలిగి కూచున్న
మా బావ
శ్రీ సి. శ్రీరాములు కి.

మనిషి చావకూడదు

రంగస్థలం

ఒకానొక సమయంలో బాగా బ్రతికింది ఆ యిల్లు. యజమాని పడిపోవడంతో అదీ దిగాలు పడిపోయి శిథిలావస్థలో వుందిప్పుడు. ఇంట్లో అలంకరణలు లేవు. ఒకానొకప్పుడు బాగానే వుండి వుండొచ్చు. ప్రస్తుతం మాత్రం ఎదుటి గోడకి పాతకాలం నాటి ఆయిల్ పెయింటింగ్ — ఒక నడి వయస్సు స్త్రీది-వడిలిపోయిన పూలమాలతో వుంది. కుడి వైపు ద్వారం వీధి లోకి, ఎడంవేపు ద్వారం యింటి లోపలి భాగాలకి. ఎదురుగా కనిపించే ద్వారం లోనించి వెనక గదిలో జీర్ణావస్థలో వున్న టేబిల్. కుర్చీ వుంటాయి. ఎడం వేపున మూలగా ఒక మంచం—ముక్కాలి పీట. కుడివేపున బట్టలు దండెం, ఒక కుర్చీ విద్యుద్దీపాలు వుంటాయిగానీ అవి ధనిక చిహ్నాలు కావు. కూలిపోయిన శిథిల సంసారానికి ఆనవాలుగా మిగిలి పోయిన పాతకాలపు స్మృతులు.

ఆ యింట్లో మూడు జీవచ్ఛవాలు బ్రతుకుతున్నాయి. మానసికంగా చచ్చిపోయిన ఒకానొకప్పటి శ్రీనివాసులు.

ఆర్థికంగా చచ్చిపోతున్న అతని కొడుకు రామచంద్రరావ్, నైతికంగా చచ్చిపోవాల్సిన అతని కోడలు సీత. సత్సాంప్రదాయాలు గల నవనాగరిక సమాజంలో మనిషి ఏ చావుల కైతే లొంగిపోకూడదో, ఆ చావులకే వాళ్ళు ముగ్గురూ లొంగిపోయారు; పోతున్నారు; పోబోయారు.

తెర విడేసరికి మూల మంచం మీద శ్రీనివాసులు దగ్గుకి కిరకిర్లాడి పోతున్నాడు. ఎడం వేపు నించి సీత వచ్చి ఒక చింకి దుప్పటి అతని మీద కప్పింది. శ్రీనివాసులు దగ్గు తగ్గింది. సీత అతని వేపు అసహ్యంగా, కోపంగా చూసి, విసుక్కుని లోపలికి పోయింది. ఆమె వెళ్ళిన వేపే చూస్తున్న ముసలాయన బయట తలుపు తెట్టిన చప్పుడు విని ఉలిక్కిపడ్డాడు.]

శ్రీని : అమ్మా! సీతా! చూడమ్మా రామచంద్రరావ్ వచ్చినట్టున్నాడు.

[లోపలినించి సమాధానం లేదు తనే లేవబోయాడు]

సీత : [వస్తూ] మీరు లేవడం ఎందుకు? 'ఇంట్లోవాళ్ళంతా ఎక్కడ చచ్చారు — జబ్బుమనిషే లేచి తలుపులు తియ్యాలా?' అని ఆయన చేత తిట్టించడానికా?

[శ్రీనివాసులు ఉస్సురంటూ కూలబడ్డాడు సీత తలుపులు తెరిచింది. రామచంద్రరావ్ ఫైల్స్‌తో లోపలికి వచ్చాడు. చెప్పులు విడుస్తూ ఫైల్స్ ఆమె కందించాడు. ఆమె తీసుకుని ఎదుట ద్వారంగుండా లోపలికివెళ్ళి ఫైల్స్ టేబిల్‌మీద పెట్టివచ్చింది. ఈలోపున రామచంద్రరావ్ అక్కడేవున్న చెంబుతీసుకుని బయ

టకివెళ్ళి కాళ్ళు కడుక్కొనివచ్చాడు. సీత తువాలు అందించింది. రామచంద్రరావ్ ముఖం, చేతులు తుడుచుకున్నాడు]

రామ : బుజ్జిగాడింకా ప్రైవేట్‌నించి తిరిగిరాలేదా ?

సీత : లేదు.

రామ : చంటాళ్ళు నిద్రపోయారా ?

సీత : వాళ్ళంత త్వరగా నిద్రపోతే యిహనేం ? ఇక్కడ నేనొక్కదాన్ని తీరుబడిగా వున్నానుగా – నాప్రాణంపీకి పాకాన పెట్టడానికి ?

[శ్రీనివాసులు దగ్గాడు. రామచంద్రరావ్ అతనిదగ్గరకు వెళ్ళాడు]

రామ : ఎలా వుండ నాన్నా నీవంట్లో యిప్పుడు ?

శ్రీని : పైకిపోవాలని గోల పెడుతున్నాను. వద్దని వారిస్తున్నాడు పైవాడు.

సీత : ఆయనడిగింది మీ జబ్బుగురించి – వేదాంతం గురించి కాదు.

శ్రీని : తెలుసునమ్మా. మనిషి నేలమీద బోర్లాపడినప్పుడే వేదాంతం మాట్లాడతాడు.

సీత : ఉహూఁ ! (విసుక్కొంటూ లోపలికిపోయింది)

రామ : అన్నట్టు చెప్పడం మరిచాను. డాక్టర్ ఈ మందులు రాసిచ్చారు నాన్నా !

శ్రీని : నన్ను బ్రతికించుకోవాలనా ? పిచ్చివాడా ? ఆకు పంచిపోయింది. మందులకి రాలకండా వుంటుందా ?

రామ : అదిగో అలా అంటే యిలా అంటావ్. మనసు పాడుచేసుకుంటే జబ్బేం నయమవుతుంది ?

శ్రీని : నాకింకా మనస్సు వుందనే అనుకుంటున్నావురా ? అది మీ అమ్మతో బాటే పోయింది.

రామ : సర్లే యిక ఎక్కువగా మాట్లాడకు. కాస్సేపలా విశ్రమించు.

(సీత వచ్చింది. రామచంద్రరావ్‌కి ఒక కవరు అందించింది)

రామ : ఏవిటి ?

సీత : ఏమో ! సుబ్బరాజుగారిచ్చారు.

రామ : ఎప్పుడు ?

సీత : మధ్యాహ్నం.

రామ : అతనెక్కడికీ వెళ్ళలేదా ఈవాళ ?

సీత : ఎందుకెళ్తాడు ? ఇదో ధర్మసత్రం వుందిగా – దిక్కూ మొక్కూ లేనివాళ్ళెందరొచ్చినా – నేనోయంత్రాన్ని వున్నానుగా – అందరికీ వండి వార్చి వడ్డించడానికి.

శ్రీని : తప్పమ్మా సుబ్బరాజేం దిక్కులేక మనింటికి రాలేదు.

సీత : కాకపోతే యిదేవిటి ? అతిథ్యమంటే ఒకటి రెండు రోజులుగానీ, నెలల తరబడి నెత్తికెక్కికూచుంటే ఇక్కడమాత్రం డబ్బుల చెట్లున్నాయా ? తేరగా రూపాయలు వస్తున్నాయా ?

రామ : సీతా ! ఒకళ్ళగురించి అంత దురుసుగా మాట్లాడేముందు తారతమ్యాలకూడా ఆలోచించాల్సి వుంటుంది.

సీత : నాకాయోగ్యత లేదంటాడు. ఇంతకూ నేను లేని కుటుంబంనించి వచ్చాననేగా మీ ఎత్తిపొడుపు ?

శ్రీని : ఇప్పుడందరం అదే గొంగళి బ్రతుకు బ్రతుకుతున్నాం తల్లీ. యోగ్యతలు, సంస్కారం గురించి మాట్లాడితే నీకున్నంత చదువూ, సంస్కారం ఈ యింట్లో ఎవరికున్నాయి చెప్పు ?

సీత : అలాగా ఈమాటల్ని ఏవంటారో ? ఎత్తిపొడుపు కాదూ ? ఛీ ఛీ.

(సీత విసురుగా లోపలికి పోయింది. శ్రీనివాసులు కొడుకుకు తల నిమిరాడు)

శ్రీని : రామూ! నేను జీవితంలో ఏమీ సుఖపడలేకపోయాను. నిన్నూ అలానే ఈ నరకంలో తోసేశాను.

రామ : ఇప్పుడు నాకేం తక్కువ నాన్నా? చక్కగా వుద్యోగం చేసుకుంటున్నాను; పండంటి సంసారం....

శ్రీని : ఇదే కదూ నీ పండంటి సంసారం?

రామ : ఇందులో సీత తప్పు మాత్రం ఏవుంది నాన్నా? తనకి ఎన్నో ఆశలు వుండేవి. కాని పరిస్థితులు తల్లకిందులు కావడంతో పిచ్చిగా ఏదో మాట్లాడుతుంది గానీ, సీత మనసు వెన్నలాంటిది నాన్నా.

శ్రీని : నా ఉద్దేశం అది కాదు రామూ! సీత ఉద్రేకానికి అసలు కారణం నాకూ తెలుసు. కాని ఆస్థితినించి మన్ని మనం రక్షించుకోవడం ఎలాగన్నదే నాబాధ.

రామ : రోజు లెప్పుడూ ఒకేలా వుండవు నాన్నా! ఒకనాటికి కాకపోతే ఒకనాటికేనా మారతాయి.

శ్రీని : ఆశ. ఆ ఆశతోనే బ్రతుకుతాం. ఆ ఆశ ఏనాటికైనా ఫలిస్తుందనే జీవితాన్ని ఈడ్చుకుపోతాం. కాని నేను నాశనమై, మిమ్మల్నందర్నీ సర్వనాశనం చేశాను రామూ.

రామ : పోనే ఆ వెనకటి విషయా లెందుకులే!

శ్రీని : భరించ లే నంటావ్. కాని నాకు తప్పటం లేదు. ఇలా పనీపాటా లేకండా ఒంటరిగా ఈ కుక్క మంచంలో పడుకున్నుంటే నా మెదళ్ళో మెదిలేవి ఆ భూతాలే రామూ.

[హనుమంతరావ్ బియట నించి వచ్చి తండ్రీ కొడుకుల్ని చూశాడు.]

హను : ఏవిటి తాతయ్యోయ్! కొడుకుని కావలించుకుని ఆ ముద్దు ముచ్చట్లు ?

[ఎవరూ మాట్లాడ లేదు. రామచంద్రరావ్.]

హను : ఆ మావయ్యోయ్! ఇందాక బజార్లో సుబ్బరాజు కనిపించాడు.

రామ : ఏవన్నా చెప్పాడా?

హను : విశేషాలు అంత పెద్దగా లేవుగానీ, ఈ భూతలాన్నంతట్నీ ఉద్ధరించే పధకం వేసేట్టు పోజెట్టి "వెల్ మై డియ్" అన్నాడు ఉపోద్ఘాతంలో....

శ్రీని : సోది మాని సరిగ్గా చెప్పరా.

హను : సంగ్రహంగా చెప్పాలంటే ఆయన ఘంటసేపు వూదరగొట్టిన లెక్చర్‌లో ఆవగింజంతైనా అంశం లేదు. ఎంతయినా పొలిటికల్ లీడర్ అయ్యే లక్షణాలు మరి!

(హనుమంతరావు సోది ఏనగేక రామచంద్రరావ్ కవర్ విప్పాడు.)

హను : ఆ కవరు సుబ్బారాజు యిచ్చిందేనా? చదవడం అనవసరం. అందులో ఏం వుంటుందో నేను చెప్తాను. అందులో టూకీగా రాసుంటాడు. వివరాలు నాకు చెప్పాడు.

శ్రీని : ఏవిటా వివరాలు?

హను : వివరాలు కూడా వివరంగా వివరించ నవసరం లేదు తాతయ్యా. అందులో జరగబోయే క్లైమాక్స్ చెప్తాను: వీలైనంత త్వరలో ఈ సుబ్బరాజు దిగ్గేట్ శ్రీ కృష్ణుడు పుట్టిన కటకటాలగదికి పంపించేస్తాడు.

శ్రీని : జైలుకా?

(రామచంద్రరావు వుత్తరాన్ని చదివి పక్కకి పారేశాడు.
హనుమంతరావు ఆ వుత్తరాన్ని అందుకుని జేబులో పెట్టుకుంటాడు.)

హను : ఏవిటి వీళ్లేనిదీ, జైలుకివెళ్ళడవా, ఆయన సలహాపాటించడవా?

రామ : రెండూను.

హను : ఎందుకో?

రామ : అంతరాత్మను చంపుకోలేను.

హను : [నవ్వాడు,] నీకో అంతరాత్మ వుందేవిటి మావయ్యా?

శ్రీని : ఏవిటి రాశాడు అందులో?

హను : జైల్లోకి పోయేందుకు అయిదు సులభ సూత్రాలు.

శ్రీని : నువ్వుండరా! రామూ! ఏవిట్రా రాసింది అందులో?

రామ : ఎప్పుడూ పాడే పాతపాటే.

శ్రీని : బాకీ తీర్చమంటున్నాడా?

హను : మహానాయకుడు — అంత 'కర్ట్' గా చెప్పేస్తాడా, డిప్లమసీ తాతయ్యా — డిప్లోరబుల్ డిప్లమసీ! దొంకతిరుగుడుగా చెప్తాడు. త్వరలో ఎమ్మెల్యే అయి మినిష్టర్ కావాలని కలలుకాస్తున్నాడు. ప్రాక్టీస్‌కోసం అందాకా యిలా వుత్తరాలు రాస్తున్నాడు.

రామ : మనకష్టాలు చూడలేకపోతున్నాడట.

హను : డిప్లమసీలో ప్రథమసూత్రం: అలా సానుభూతి చూపడం.

రామ : అందుకు ఆయనో వుపాయం చెప్పాడు.

హను : మనిషిని తప్పుదారిలోకి మళ్ళించేముందు తన గ్రిప్‌లోకి లాక్కోవాలి. నెంబర్ టు అది.

రామ : లంచం తీసుకోమంటున్నాడు.

హను : 'ఫైనల్ బ్లో'. ఇది చెప్పడంలోనే పొలిటిక్స్ రహస్యం దాగి వుంది.

శ్రీని : నువ్వుండరా. అయితే ఆ లంచాలు ఎలా తీసుకోవాలో చెప్పావా?

హను : Exactly. పరిష్కారం చూపించకపోతే పొలిటీషియన్ కాలేడు. అఫ్‌కోర్స్ పెర్వర్టెడ్ పొలిటీషియనే అనుకో.

శ్రీని : ఏవిటి రామూ నీ వుద్దేశం?

హను : యు మీన్ ది అవుట్ కమ్? నెట్ రిజల్ట్? జైలు మనకి, డబ్బు అతనికి. ఇదే ఈ ట్వన్టీయెత్ సెంచరీ పొలిటికల్ ఫిలాసఫీ తాతయ్యా! నీకేం తెలుసు ఈనాటి డెమాక్రసీ గురించి!

శ్రీని : ఒరే హనూ! నువ్వు కాసేపు నోరు మూసుకుంటావా?

హను : ఏవిటి తాతయ్యా నువ్వు మరీ యింత పిచ్చిగా మాట్లాడుతావ్! ఆ సుబ్బరాజు మన కొంప నిలబెట్టేందుకు వచ్చిన దేవతే అనుకుంటున్నావా?

రామ : అలా అని నాన్న ఎప్పుడూ అనుకోలేదురా.

హను : నా వాక్యం యింకా పూర్తి కాలేదు అంకుల్. నేనూ అక్కడికే వస్తున్నా. పూర్వజన్మలో-అంటే తాతయ్య బాగా బ్రతికిన దినాల్లో -ఈ సుబ్బరాజు తండ్రి - సమ్ ఎక్స్ - యమరాజో వాడి తాతో తాతయ్యకు అప్పిచ్చాడు. చివరికి, చచ్చేముందు ఈ సుబ్బరాజుని వసూలు చేసుకోమని ఫర్మానా జారీచేసి మరీ చచ్చాడు. అది యిప్పుడు మనమున్న పరిస్థితుల్లో చచ్చినా తీర్చలేం. అది సుబ్బరాజుకీ తెలుసు, మనకీ తెలుసు. అందువల్ల లంచాల ఉచ్చులోకి అందర్నీ లాగి ఆ డబ్బు మన చేతికి చిక్కకుండానే అడ్డంకొట్టి కథని కంచికి మనల్ని శ్రీకృష్ణుడు పుట్టిన దగ్గరకీ పంపించెయ్యాలని అతని ఎత్తుగడ.

శ్రీని : అప్పుతీసుకున్నాక తీర్చక తప్పుతుందా?

హను : అప్పు నువ్వు చేసుకున్నావ్; మామయ్య చెయ్యలేదు.

రామ : హనూ, ఏనిట్రా నువ్వు మాట్లాడేది? అప్పు ఎవరు చేస్తేమటుకు తీర్చే బాధ్యత నా మీద లేదా?

హను : శ్రీరామ చంద్రు డంతటి వాడివి. నీ మీద ఎందుకు లేదంటాను. కాని మావయ్యా ఒక్క విషయం ఆలోచించు: నీ జీతం యిప్పు డెంత? నెలకి నూటయాభై. అందులోనే మనమందరం బ్రతకాలి. రేపు నీ కొడుకులు పెరిగి చదివి ప్రయోజకులు కావాలి. ఇప్పుడు నువ్వు జైలుకుపోయి, వాళ్ళని మరోతరం మైలు రాళ్ళుగా మార్చేస్తావా?

శ్రీని : వాడెందుకు జైలుకి వెడతాడు? లంచం తీసుకుంటే కదా?

హను : తీసుకోవాలి.

రామ : తీసుకోను

హను : మరి అప్పుమాట?

(రామచంద్రరావు ఏం చెప్పలేక కూలబిడ్డాడు. సీత వచ్చింది)

హను : అత్తయ్యా

సీత : ఏం అల్లుడూ?

హను : చంపేశావ్, నువ్వు సరిగ్గా మూడ్‌లో వున్నట్లు లేదు. ఆ కాఫీ పొడీ, పంచదారా ఎక్కడున్నాయోచెప్పు. రెండు కప్పులస్ట్రాంగ్ డోస్ పడేస్తే వీళ్ళిద్దరూ తేరుకుంటారు.

సీత : ఆ పాపంకూడా నా కెందుకు? కాచి తయారుగానే వుంచాను. పట్టుకొస్తా వెళ్ళి.

హను : లెట్ మి హెల్ప్. నన్ను కూడా కాస్త సాయం చెయ్యనీ. పాపం ఒక్క దానివీ ఎంతకని కష్టపడతావు.

సీత : నీ సానుభూతికి ధన్యవాదాలు. ఆ వేలితోనే రేపు నా కంట్లో పొడుస్తావు.

హను : నేనా? ఎంత మాటనేశా పత్తయ్యా

సీత : ఏం నువ్వు మనిషివి కాదా? మొదట్లో ఈ కొంపలో నీలానే సానుభూతి చూపించారంతా. రాత్రానను 'ఎవడికోసం చేస్తుంది. వంటింటి కుందేలు' అన్నట్టు మిగుసుకూచున్నారు

(రామచంద్రరావు ఎదుటి గదిలోకి పోయి ఫైల్సుముందు కూలబడ్డాడు)

హను : (టాపిక్ మారుస్తూ) ఈవేళ కూరేమిటి చేస్తున్నావత్తయ్యా?

సీత : వెజిటిబుల్ పలావు చేస్తున్నా నల్లుడూ? త్వరగా వడ్డించుకతిందువుగాని.

హను : ఎందుకు కంగారు పడతావు? వెజిటిబుల్ పలావు కాదు ఏనుగుల్నితినే రోజు కూడా వస్తుంది.

సీత : 'పైజన్మలో రాక్షసులమై పుట్టాక' అని కూడా కలుపు.

హను : చూస్తావుగా ఏ జన్మలో తింటావో? మరో రెండు నెలలు ఓపిక పట్టు మనం అప్పటికి ఉద్యోగంలో చేరి....

సీత : ఉద్యోగాలు చేసేవాళ్ళు యింత వెలగబెట్టేస్తున్నారు నువ్వు చేసిమరింత వెలగబెడతావు

శ్రీని : హనూ, నువ్వొక లోపలికి పోతావా?

సీత : అతన్నెందుకు కసరడం? ఆ మాటలన్నది నేను.

హను : కాని నిన్ననడానికి తాతయ్యకు దమ్ములేవత్తయ్యా. ఇక్కడనేనొకణ్ణి అలుసుగా వున్నానుగా?

శ్రీని : ఇక్కడెవరూ ఎవరికీ అలుసుకాదురా హనూ, ఎవరికున్న స్థానం వాళ్ళకుంది. ఆస్థాసం విలువ తెలుసుకుంటే....

సీత : ఆ విలువ నాకు తెలీదంటారా అయితే?

శ్రీని : నిన్నన లేదు సీతమ్మా!

సీత : మరెవర్ని? ఏం చేత కాకపోయినా ఈ కొంపలో ప్రతీవాళ్ళకూ సూటీలు విసరటం మాత్రం తెలుసు.

హను : కరెక్ట్. నీ విషయంలో కూడా సెంట్ పెర్సంట్ కరక్టే నత్తయ్యా.

రామ : (లోపల నించి అరిచాడు) హనూ!

హను : పిచిచావా మావయ్యా?

రామ : (లోపలి నించే) దయ చేసి కాసేపు నన్ను వూపిరి పీల్చుకో నిస్తావా?

హను : కాంక్షన్డ్. అలానే మావయ్యా.... ఏం అత్తయ్యా మావయ్యకు ఊపిరి సలపటం లేదట. కాస్సేపు వాళ్ళనలా వొదిలేసి మన మెళ్ళి వంటపని చూసుకుందావా?

సీత : పిల్లని చంకన బెట్టుకుని కాశీకి వెళ్ళినట్టు నువ్వెందుకు నావెనకాల?

హను : తోడు. ఫర్ హెల్ప్. ఎంతయినా మనిషిని చూడూ : పదుల కష్టాల్లో ఆదుకోవడం నా బర్త్‌రైట్. నడు నడు.

(హనుమంతరావు ఆమెను లోపలికి తీసుకుపోయాడు రామచంద్రావు చిరాకుగా బయటికి వచ్చాడు. తండ్రిని చూసి నిట్టూర్పు విడిచాడు. బయటకు వెళ్ళబోయాడు)

శ్రీని : ఎక్కడికి రామూ.

~మ : తెలీదు. (వెళ్ళిపోయాడు)

హను : (రెండు కప్పుల్తో వచ్చాడు.) మావఁయ్యేదీ?

శ్రీని : వెళ్ళిపోయాడు.

హను : ఎందుకు?

శ్రీని : ఆత్మశాంతికోసం.

(ఒక కప్పు బిల్ల మీద పెట్టి, తనో కప్పు తాగుతున్నాడు హనుమంతరావు)

హను : ఎలాగైనా అత్తయ్యది అమృతహస్తం తాతయ్యా, మనిషి చేదుగా మాట్లాడుతుంది గానీ....(బయట చప్పుడైతే బయటకు చూశాడు) ఒహో సుబ్బరాజుగారా? సుస్వాగతం రండి రండి.

సుబ్బరాజు : (వస్తూ) రామచంద్రరావు అంత కంగారుగా వెళ్ళిపోతున్నాడెక్కడికి?

హను : గోదార్లోకి.

సుబ్బ : అఁ?

హను : తాత య్యున్నాడు.

సుబ్బ : చాల్లేవయ్యా నీకింకా కుర్రతనం పోలేదు.

హను : లేకపోతే పొలిటీషియన్నే అవుదును, బైదిబై మాష్టారూ — ఈ మధ్య నాకు పొలిటికల్ సైన్స్ మీదికి తెగఁప్రాణం పోతోంది. థియరీ చదివేశాను. కాస్త ప్రాక్టికల్ ట్రైనింగ్ యిస్తారూ?

సుబ్బ : నాకేం తెలుసు?

హను : అఁ అఁ. గొప్పవాళ్ళు అలానే అంటూంటార్లెండి.

సుబ్బ : నేను గొప్పవాణ్ణనా నీ ఉద్దేశం?

హను : నా ఉద్దేశంకాదు క్రితం మూడు ఎలక్షన్లలోనూ మీకు ఓటిచ్చిన ఏడు వోటర్లదీను.... ఆఁ ఏవంటారు ? ఇస్తారా ట్రైనింగ్ ?

[కోపంగా మారు మాటాడలేక తల పక్కకి తిప్పాడు. కాఫీ కప్పు కనిపించింది.]

హను : కమాన్ కమాన్ కాఫీ కావాలా ? తీసుకోండి. [కప్పు అందించాడు]

[తాగి దోక్కున్నంతపని చేశాడు.]

హను : మీ యింటిదగ్గర మిమ్మల్ని తలుచుకుంటున్నట్టున్నారు బైది బై ఈమధ్య మీరేదో కొత్త బిజినెస్ మొదలెట్టారట ?

సుబ్బ : కొత్త బిజినెస్సా ?

హను : ఆఁ... దానికి సరైనమాట దొరకటంలేదు, అందాకా బ్రోకర్‌పని అందాం. మరి కంపెనీపేరు ఏవిఁటి పెట్టారు ?

సుబ్బ : బిజినెస్ ఏవిఁటి ? కంపెనీ ఏవిఁటయ్యా ?

హను : పొలిటీషియన్ల పనులుగురించి చిన్నవాణ్ణి నాకేం తెలుస్తుంది సార్ అయితే నాదో చిన్న సజెషన్. మీకంపెనీకి 'లంచాల కంపెనీ' అని నామకరణం చేస్తే ?

శ్రీని : హనూ ! ఏవిఁటా వెధవ్వాగుడు

హను : వెధవ్వాగుడు ? అవున్లే నేను చెబితే వెధవ్వాగుడులానే వుంటుంది. అదే ఏ పొలిటీషియన్ అన్నా చెబితే—

శ్రీని : సర్లే ఇహ నువ్వు లోపలికి పోతావా పోవా ?

హను : [సుబ్బరాజు చేతిలోంచి తాగబోతున్న కప్పు లాక్కున్నాడు] కప్పు యిచ్చెయ్యండి.

[హనుమంతరావు వెళ్ళిపోయాడు]

శ్రీని : వాడిమాట అంతగా పట్టించుకోకు బాబూ! పిచ్చివెధవ: ఏదో వాగుతూ వుంటాడు.

సుబ్బ : ఫర్వాలేదులెండి.... అయితే నా వుత్తరంమీద మీయింట్లో యింత వరకూ చాలా రగడ జరిగి వుంటుందన్నమాట! అఫ్‌కోర్స్ నాచూహే అనుకోండి.

శ్రీని : రగడేవుందిబాబూ! అది రామచంద్రరావ్ అంతరాత్మకు విరుద్ధ మంటున్నాడు.

సుబ్బ : మీ అంతరాత్మ కెలావుంది?

శ్రీని : నా అంతరాత్మ ఏనాడో చచ్చిపోయింది.

సుబ్బ : అయితే పేచీయేలేదు. మీరు మాటాడకండా వూరుకోండి. రామ చంద్రరావుని నేను ఒప్పిస్తాను.

శ్రీని : వద్దు బాబూ.

సుబ్బ : అయితే జీవితాంతం ఈ కుళ్ళులో, ఈ దరిద్రాన్ని అనుభవిస్తూ కాలం గడుపుతారా?

శ్రీని : నుదుటిరాత ఎలావుంటే అలా జరక్కతప్పుతుందా?

సుబ్బ : నాన్సెన్స్, ఈ నుదుటరాతను ఎవర్రాశారండీ? మనమే రాసుకుం టున్నాం. మనమే గిరిగీసుకుంటున్నాం. మనమే అందులో పడు తున్నాం, అందులోనించి బయటకు రాలేకా, వసే ఛస్తామనే భయంవల్లా, అందులోనే మగ్గిపోతున్నాం. ఎందుకండీ ఈపనికి మాలిన వేదాంతాలు?

శ్రీని : వేదాంతాలు కాదు బాబూ జీవితాలు! మీనాన్న నీకు బహుశ: చెప్పేవుంటాడు. ఒకానొకప్పుడు యీ శ్రీనివాసులు ఎలాంటివాడో

చేతికి ఎముక లేదన్నారంతా. అందుకే ఆ చేత్తో గిరి గీసుకోలేక పోయాను. ఆడినమాట తప్పనన్నవారు. అందుకే అలుసై పోయాను. ప్రజ లోకువ కట్టింది. కట్టుకున్న భార్య ఏడ్చేది. ఆనాడు అదో తమాషా జీవితం. భవిష్యత్తు మున్ముందు యింత చీకటౌపోతుందనీ, ఇరుకే పోతుందనీ వూహించగలిగితే నిజవే(_ నువ్వన్నట్టు నా చుట్టూ పెద్ద గిరేగీసుకుని అందులోకి చీమనైనా రానిచ్చి వుండేవాణ్ణి కాను.

సుబ్బ : అదంతా గతం. అది తవ్వుకోకండి, ఇప్పుడేం చెయ్యా దల్చుకున్నారు.

శ్రీని : ఏం చెయ్యగలను. చెయ్యగలిగినా – చెయ్యనివ్వదు.

సుబ్బ : మరి నా బాకీమాట?.... తిలోదకాలు వదులుకో మంటారా?

శ్రీని : ఎంతమాట బాబూ?

సుబ్బ : మరి?

హను : (లోపలినుంచి వచ్చాడు. వాళ్ళ మాటలు వింటూ వున్నాడు)

శ్రీని : ఏ తల తాకట్టు పెట్టయినా యిచ్చేస్తాగాని అంత మాటనగలనా?

సుబ్బ : ఈ యింట్లో ఏ తలకు పాతికవేలు చేసే విలువుంది?

హను : మీ తలకి వుంది. అఫ్‌కోర్స్. అది కుక్కలక్కూడా పనికిరాదని గత మూడు ఎలక్షన్లలోనూ తేలిపోయిందనుకోండి?

శ్రీని : హనూ?

హను : ఎక్కువగా మాట్లాడకు తాతయ్యా. దగ్గొస్తే డబ్బులేదు.

సుబ్బ : నా బాకీ విషయం అడుగుతున్నాను.

హను : ఎక్కణ్ణుంచి వస్తుందండీ? ఇప్పుడు మీరేగా అన్నారు – ఈ కొంపలో ఎవరితలా పాతికవేలు చెయ్యదని?

(సీత ద్వారం దగ్గిరకొచ్చి నిలబడింది. సుబ్బరాజు సీతను చూశాడు. అది హనూ చూశాడు.)

సుబ్బ : (సీతను క్రీగంటి చూపుతో చూస్తూ) చేస్తుంది.

హను : (గ్రహించాడు.) అగ్ని పర్వతాన్ని మూర్ఖులు, ఇడియట్స్ తప్పించి మరెవరు కొనుక్కోడానికి సాహసిస్తారు చెప్పండి.

సీత : హనూ!

హను : ఓయ్.

సీత : నువ్వొక లోపలికి దయచేస్తావా?

హను : సీతమ్మవారి ఆజ్ఞ దశరధమహారాజుగారిని కూడా కదిపి తీసుకరానియ్ మరి! లే తాతయ్యా కాస్తంత వళ్ళు తుడుచుకుని. ఆనక తీరుబడిగా వేదాంతం మాటాడుకుందువుగాని!

శ్రీని : వస్తాను. నువ్వెళ్ళు.

హను : సుబ్బరాజుగారి షాక్ ట్రీట్‌మెంట్‌తో వీ మటుకి నీకు నడిచి వచ్చేసేటంత బలం వచ్చిందేవిటి?

సుబ్బ : నేనేం షాక్ యివ్వలేదు.

హను : జబ్బు మనిషి దగ్గర బాకీ విషయం ఎత్తడం ఏవంటారండి?

సుబ్బ : అయితే? ఈయన మూడేళ్ళ నించీ మంచం మీదున్నారు. అలా అని నేనిక ఎన్నాళ్ళూరు కోవాలి?

హను : ఆయన మంచం మీంచి లేచి తిరిగేవరకూ.

సుబ్బ : అదీ జన్మలో సాధ్యపడదు.

హను : సుబ్బరాజుగారూ!

సుబ్బ : ఎందుకలా పొలికేకలు పెడతావ్?

హను : పొలిటీషియన్ నవుదామని.

శ్రీని : ఒరే హనూ! నేనిలాగన్నా ఇక్కడ వుండటం సీకిష్టం లేదట్రా?

హను : లేదు. అందుకే లోపలికి రమ్మంటున్నా.

సీత : హనూ! నువ్వికి లోపలికొచ్చి స్నానాలగదిలో వేణ్ణీళ్ళుపెట్టు తర్వాత ఆయన్ని తీసుకురావచ్చు [లోపలికి పోయింది.]

హను : [రుసరుసలాడుతూ లోపలికి పోయాడు.]

శ్రీని : నువ్వా కుర్రవెధవని అంతగా పట్టించుకోకు బాబూ.

సుబ్బ : అబ్బా-ఆ పట్టింపులే వుంటే మూడు నెలలు యిక్కడ వుండగలిగే వాణా?

శ్రీని : నీ బాకీ రెండు మూడు మాసాల్లో తీర్చేస్తాను బాబూ.

సుబ్బ : రామచంద్రావుని వొప్పిస్తారా?

శ్రీని : కాదు ఈ యిల్లు అమ్మేస్తాను.

సుబ్బ : (హేళనగా) ఈ యిల్లా?

హను : (వచ్చాడు) ఈ యిల్లా అని యింత పొడుగు సాగదీసి అంటున్నారు-ఈ యింటికేం?

సుబ్బ : ఏం లేదూ? ఇంద్రభవనంలా వుంది కదూ, భవనం ముందు గార్డెన్, ఎండకూ వానకూ చెక్కు చెదరని పైకప్పు - ఓహ్- తాజ్‌మహల్ కదూ?

హను : తాజ్‌మహల్ భవంతి కాదుసార్ - కరక్ట్ యువర్ సెల్ఫ్-అదో సమాధి. మీకు కావలిస్తే తీసేసుకోండి.

సుబ్బ : నాకు స....సమాధి చేస్తానంటావా: విన్నారా శ్రీనివాసులుగారూ ఇతని మాటలు?

హను : ఆయనకు చెవుడనేది యింకా రాలేదు సార్.

శ్రీని : హనూ, హనూ, హనూ, నన్ను చంపేస్తేనేగాని నీ కసి తీరదట్రా?

హను : ముందు లోపలికిరా, సిళ్ళెట్టి వొళ్ళు తుడుస్తాను.

సుబ్బ : నా బాకీ మాట తేల్చండి.

హను : మూడ్లెల్లు యిక్కడ పడి ఎలానూ మేసేశారు. మరో ఆర్నెల్లు ఓపిక పట్టండి. ఏకంగా నవమాసాలూ నిండిపోతాయి.

శ్రీని : (లేచాడు) క్షణం ఆగుబాబూ. వచ్చేస్తాను.

సుబ్బ : నా బాకీ మాట తేల్చెయ్యాలి-ఇప్పుడే ఈక్షణమే!

హను : అలా బపిస్తూ ఆ కుర్చీలో కూచోండి-వచ్చేస్తాం యిప్పుడే.

(హనుమంతరావు నిర్లక్ష్యంగా శ్రీనివాసుల్ని తీసుకుని పోవడంతో సుబ్బరాజు కసిగా నేలమీద తన్నాడు. సీతవచ్చి శ్రీనివాసులు పక్కన కూర్చుంది)

సుబ్బ : విన్నారుగా అయ్యవ సమాధానాలు?

సీత : విన్నాను.

సుబ్బ : ఏం చెయ్యాలి అయితే నేనిప్పుడు?

సీత : ఈ తాజమహల్ తీసేసుకోమన్నారుగా?

సుబ్బ : ఈ సమాధి నాకేం పనికొస్తుంది-నేనేం చేసుకోను?

సీత : సమాధులు బ్రతికున్నవాళ్ళకి పనికిరాకపోవచ్చు.

సుబ్బ : సీతా!

సీత : అలా అరవకండి. అలా పిలిచే హక్కు నాభర్తకొక్కరికేవుంది.

సుబ్బ : భర్త .... అతనొక భర్త, తమరొక భార్య.

సీత : సుబ్బరాజుగారూ! మాటలు కాస్త గౌరవంగా రానివ్వండి.

సుబ్బ : చిత్తం సీతాదేవిగారూ!

సీత : యిక యిప్పుడు మీకేంకావాలి? అప్పు తీర్చేస్తా మన్నారుగా?

సుబ్బ : అవసరంలేదు.

సీత : ఎందుకో?

సుబ్బ : అప్పుతీరిపోయాక యిక ఈ యింటికొచ్చే అవకాశం నాకుండదు.

సీత : శాశ్వతంగా ఈ యింటిని పట్టుకుని వేళ్ళాడదామనా?

సుబ్బ : అవును సీతా! నీకోసం. నిన్ను చూస్తుంటే జాలేస్తుంది. ఎక్కడ వుండవలసినదానవు! ఎక్కడ కొచ్చావు! ఈ కంపుకొంపలో, నిత్యదారిద్ర్యంలో, ఈపిచ్చివాళ్ళ మధ్య నీకేం సుఖం వుంటుంది.

సీత : మరెక్కడవుంటాయ్?

సుబ్బ : నాతో వచ్చెయ్.

సీత : ఎక్కడికి?

సుబ్బ : మాయింటికి.

సీత : నాకు ముగ్గురు పిల్లలున్నారు. వాళ్ళనేం చెయ్యమంటారు?

సుబ్బ : మధ్యలో వచ్చినవాళ్ళు, మధ్యలోనేపోతారు. నాతో వచ్చెయ్ సీతా.

సీత : వస్తే హాయంగా చూసుకుంటారా?

సుబ్బ : అంతకంటే ఎక్కువగా చూసుకుంటా నాకున్న యావదాస్తీ నీ పేర రాసేస్తాను. ఆలోచించుకో సీతా! నువ్వు రామచంద్రరావు దగ్గర సుఖపడేవు. అతనికి నిన్ను సుఖ పెట్టాలనే యింగితం

కూడా లేదు. నువ్వు నగరాల్లో పుట్టిపెరిగావు. పెద్దచదువులే చదివావు. కాని వాటికి విలువ నెక్కడ యిస్తున్నారు? ఒక్కనాడైనా ఒక్కసారైనా నిన్ను తీసుకుని అలా సినిమాకిగానీ, షికారుకిగానీ, వెళ్ళాడా నీభర్త? ఎప్పుడూ ఈ నరకమేనా? ఎప్పుడూ ఈ నాలుగ్గోడలేనా నీ జీవితం? నీకు మాత్రం ఆశలులేవూ. నీకు మాత్రం ప్రపంచాన్ని చూడాలని వుండదూ?

సీత : మీ అమ్మక్కూడా అలాంటి ఆశలే వుండేవేమో? కాని మీనాన్న గారు ఎప్పుడైనా ఆమెకు సినిమాలు చూపించి, ప్రపంచం తిప్పుకొచ్చారా?

సుబ్బ : వాళ్ళు పాతకాలపువాళ్ళు.

సీత : అయితే నేనిప్పుడు మీతో వచ్చేస్తే నన్ను మనస్ఫూర్తిగా స్వీకరించగలరా?

సుబ్బ : ప్రమాణంచేసి చెబుతున్నా.

సీత : సరే మియ్యిష్టం, మీవెనక రావడానికి నాకెలాంటి అభ్యంతరమూ లేదు.

సుబ్బ : [ఆనందంగా] సీతా!

సీత : అయితే ఒక షరతు.

సుబ్బ : ఏవిటీ?

సీత : తప్పకుండా చేస్తారా?

సుబ్బ : మళ్ళీ ప్రమాణం చేస్తున్నా! నీకోసం ఏవన్నాచేస్తా.

సీత : అయితే — మీ తలిదండ్రులకి ఎందరు సంతానం?

సుబ్బ : ముగ్గురం.

సీత : ఆముగ్గుర్నీ విడిచిపెట్టి, మీఅమ్మను మరో మనిషితో లేచిపోయే ఏర్పాట్లు చేస్తారా?

సుబ్బి : సీతా !

సీత : సౌఁండ్రల్ ! [లెంపకాయ కొట్టిండ్. పో యిక్కణ్ణుంచి. త్వరగా పో. ప్రాణంమీద ఆశవుంటే ఆయన రాకముందే పో గెటవుట్.

[సీత రయ్యిన లోపలికిపోయింది. సుబ్బరాజు చెంప తడుముకుంటూ కోపంతో పరాభవంతో ముక్కులీపీటను తన్నాడు. హను లోపలినించి గబ గబా వచ్చాడు.

హను : సుబ్బరాజుగారూ ! ఇక్కడ కుక్కవొకటి వుందట. తన్ని తగిలెయ్యమంది అత్తయ్య [చుట్టూ వెదికి] ఏదీ ఎక్కడా కనిపించదేం చెప్మా ? హనుమంతులవారు వస్తున్నట్టు పసిగట్టి పోయిందేవిటి చెప్మా ? .... అదగో ఎక్కడికి పోతున్నారు సుబ్బాజీ. రండి మాష్టారూ మీపని పూర్తి కాకండానే పోతున్నారు ??

[అడ్డం వచ్చాడు]

సుబ్బ : నన్ను పోనీ.

హను : అంత కంగారైతే ఎలాసార్ ? ఆలోచించడానికిమావయ్య గోడౌన్లోకి వెళ్ళాడు. వచ్చాక ఏవంటారో విని పోదురుగాని. లెట్ అజ్ వెయిట్ఫర్ ఎనదర్ టెన్మినిట్స్.

సుబ్బ : అనవసరం.

హను : ఏం ? మీరు మనస్సు మార్చేసుకున్నారా ?

సుబ్బ : నాబాకీ అణా పైసల్తోబాటు వసూలుచేసి మరీ వొదిలి పెడతాను.

హను : సరే అలానే చేదాం. కాని దబ్బేది ? మావయ్య ఆఫీస్లో కాన్ఫిడెన్షియల్ క్లార్క్ అని మీకు తెలుసు. ఏదో మికు తెలిసిన వుపాయం చెప్పారు. కాని వీళ్ళందరికీ ఎక్కడో ఒక చిన్న అంతరాత్మ ముక్కు మిగిలిపోయిందట. దాని గోలకి భయపడి

లంచం తీసుకోనంటున్నారు. నేనిప్పుడు తాతయ్యావొళ్ళు తుడుస్తూ తెగ ఆలోచించాను. — మీ ప్రతిపాదనగురించి, పొలిటీషియన్లు ప్రజాక్షేమాన్నేకదా కాంక్షిస్తారు ? అందువల్ల మీరు మాక్షేమాన్ని ఆలోచించి ఈ లంచం ఉపాయం చెప్పారనిన్నీ, మీరే రైటనిన్నీ నిర్ధారణ చేసుకున్నాను.

సుబ్బ : నేనిక యెలాంటి ప్రతిపాదనా చెయ్యను. నెరవేరినా మీకు దక్కనివ్వను.

హను : అదేవిటి సార్ అంత త్వరగా అచ్చు పొలిటీషియన్లా మారిపోయారు? ఇంతవరకూ మీరే కదటండీ యిన్ని వుపాయాలు నూరి పోసారు?

సుబ్బ : తెలియక చెప్పాను.

హను : ఇప్పుడు తెలిసొచ్చిందా? కొంపతీసి కరంట్ షాక్ ఏదన్నా తగల్లేదు కదా?

[రొట్టెల కర్ర తీసుకుని సీత వచ్చింది—'హనూ' అనుకుంటూ. హనుమంతరావు పెనక్కి తిరిగే లోపున "మిమ్మల్ని సర్వనాశనం చేసి గాని వొదల్ను" అని కోపంగా సుబ్బరాజు అక్కడి నించి వెళ్ళిపోయాడు. హను పక పకా నవ్వాడు.]

హను : ఏం అత్తయ్యా. కొంపతీసి సుబ్బరాజుకి ఆ కరెంట్ షాక్‌ని నువ్వే యిచ్చావా?

సీత : (కంగారు పడి సర్దుకుంటుంది) సర్లే. అవతల పూజగది శుభ్రం చేశాను. మీ తాతయ్యగారిని పూజకి తీసికెళ్ళు.

హను : నీ పూజ అయిపోయిందా?

సీత : లేదు.

హను : చెయ్యవా?

సీత : ఆలోచిద్దాం తర్వాత.

హను : పూజ కూడా ఆలోచనే?

సీత : అబ్బబ్బబ్బ! నన్ను విసిగించక నీకు చెప్పిన పని చేద్దూ?

హను : చిత్తం సీతమ్మవారి ఆజ్ఞ (లోపలికి పోబోయాడు)

సీత : హనూ... పూజ అయ్యాక ఆయనకు బార్లీ ఇవ్వు.

హను : నన్ను తయారు చెయ్యమంటావా?

సీత : లేదులే తయారు చేసే వుంచాన్లే .... హనూ! తర్వాత ఓసారి మాష్టారింటికి వెళ్ళొస్తావా?

హను : ఎందుకు.

సీత : బుజ్జిగా డింకా ప్రైవేట్ నించి తిరిగి రాలేదు. బయట బాగా చీకటి పడిపోయింది. వాడు ఒంటరిగా రాగలడో లేదో!

హను : ఏం ఎవరన్నా ఎత్తుకుపోతారనా ? భయం లేదత్తయ్యా వాడు సినిమా హీరో అంత బలాఢ్యుడు.

సీత : నాకెందుకో భయంగా వుంది బాబూ ఈవాళ. మీ మావయ్యంటే అయన లోకంలో ఆయనుంటారు. పోనీ నేనే వెళ్ళి తీసుకొద్దామంటే యింట్లో పన్లు.

హను : (ఆమె దగ్గరగా వచ్చాడు.) బుజ్జిగా డంటే నీకంత ప్రేమ ఎందుకత్తయ్యా?

సీత : మీ అమ్మకు నీమీద అంత ప్రేమ వుండేది ఎందుచేత?

హను : ప్రేముండేదా ? నాకేం తెలుసు? అమ్మపోయినపుడు నేనింకా ఒకటో క్లాసే పాసవలేదు. అపుడ ఎలా వుండేదో కూడా నాకిప్పుడు జ్ఞాపకానికిరాదు.

(ఇంతలో లోపలి నించి శ్రీనివాసులు 'హనూ' అని పిలవడంతో మళ్ళీ వస్తానత్తయ్యా అని లోపలికి పోయాడు. సీత గదిలో ఫైల్సు సర్దింది. రామచంద్రరావు వచ్చాడు. సీతను తీక్షణంగా, పిచ్చిగా చూశాడు. ఇన్నాళ్లు ఆమెలో వో నిగూఢ రహస్యం దాగివున్నట్టు, దాన్ని తెలుసుకోలేక పోయానందుకు బాధపడ్డట్టు వుంటాడు. ఆమెనే చూస్తూ కుర్చీలో కూచున్నాడు.)

సీత : మీరు లేచి స్నానం చేస్తారా? అందరికీ ఒకేసారి వడ్డిస్తాను.

(ఆమెను రెప్పవాల్చకుండా చూస్తాడు. చూపు అర్థంకాదు సీతకు)

సీత : అలా వున్నారేం?

రామ : (లేచి ఆమె దగ్గరకు వచ్చాడు) సీతా! నిన్నో విషయం అడుగుతాను-నిజం చెప్తావా?

సీత : ఏవిటి?

రామ : బహుశః. యిలాంటి ప్రశ్న నిన్ను అడగాల్సి వస్తుందని నేను కలలోనైనా వూహించుకోలేదు. ఊహించేవుంటే ఎనిమిదేళ్ళ క్రితమే పిచ్చివాణ్ణయిపోయి వుండేవాడిని

సీత : ఏవిటండీ ఆ ప్రశ్న?

రామ : మనిషి మనిషని ఎందుకు వంచిస్తాడు సీతా? ఎందుకు నిజాన్ని దాచి కపటనాటకం ఆడాల్సివస్తుంది? ఆ మోసంవల్ల ఎదుటివాళ్ళు సర్వనాశనమైపోతారన్న బాధన్నా ఎందుకు వాళ్ళకు కలుగదు?

సీత : మీ....మాటలు నాకేం అర్థంకావటం లేదండీ.

రామ : అర్థమైన క్షణంలో మనం యిద్దరం ఏమైపోతామో తెలీదు. మళ్ళీ తలెత్తుకుని చూసుకోలేం. దూరం కాలేక, కలసి వుండలేక కుళ్ళి కుళ్ళి చస్తాం.

సీత : ఏవిటండీ యింత వింతగా మాట్లాడుతున్నారు.

రామ : నేను చెప్పబోయే విషయం మరింత వింతగా వుంటుంది సీతా!

సీత : అయితే త్వరగా చెప్పండి-నన్ను చంపక!

రామ : సీతా! నువ్వు నన్ను నిజంగా ప్రేమిస్తున్నావా?

సీత : (షాక్ తగిలింది) ఎనిమిదేండ్లు కాపరం చేశాక అనుమానం ఈవాళ కలిగిందా! ఎందుకు?

రామ : ఇంతవరకు నేను మోసగింప బడ్డానేమో అని.

సీత : మిమ్మల్నెవరు మోసం చేశారు?

రామ : నీ ఆత్మకు తెలీదా?

(అతని వేపు అర్థకాని చూపు చూసి మాటాడుతూ దగ్గరకు రాబోతుంది)

రామ : దగ్గరకు రాకు. ఇంకా నీ మాలిన్యాన్ని నాకు అంట నివ్వకు.

(సీత తలమీద పిడుగు పడ్డంతపని అయింది. పిచ్చిగా అతని వేపు చూసింది)

రామ : అలా చూడకు సీతా! దేవుడు నన్నొట్టి పిరికివాడుగా పుట్టించాడు. నాకు ధైర్యం లేదు. నిలదొక్కుకునే శక్తి లేదు. అలా చూడకు సీతా. నన్ను చంపకు.చెయ్యిదాటిపోకముందే అంతా చెప్పేసెయ్. అంతా వినికూడా నిన్ను క్షమించలేని పిరికివాణ్ణి. నా కొక్కటే చాతనయింది. నన్ను నేను హింసించుకోవడం.

సీత : ఏవండీ! ఏవండీ! ఏవిటి మీరింత పిచ్చిగా మాట్లాడుతున్నారు. ఏవయింది మీకు!

రామ : ఏమీ కాలేదు. నాలో ఏ లోపముందో తెలుసుకోవాలనే తపన. అంతే సీతా!

సీత : ఎవరన్నా మీకు.... ఏవఁన్నా చెప్పారా?

రామ : నువ్వెలా ఊహించావ్? ఎవరో ఎప్పుడో ఒకప్పుడు చెప్పేస్తారని నీకు ముందునించీ తెలుసుకదూ?

సీత : ఎవరన్నా ఏమిటి చెప్పడం? ముందునించీ నాకు తెలీడమేమిటి?

రామ : నీ జీవిత రహస్యం.

సీత : నా జీవిత రహస్యమేవుందీ?

రామ : ఏవీఁ లేదా? ఇంకా నన్ను మోసం చెయ్యాలనేనా? వదుసీతా! నీస్వేచ్ఛకు నేను ఎప్పుడూ అడ్డురాలేదు. అడ్డురాను. నేనే జన్మలోనో పాపం చేసుకున్నాను. దేవుడుకూడా క్షమించని పాపమై వుంటుంది. దానికి ఈ జన్మలో యింతటి కఠినశిక్ష వేస్తాడని నేనెప్పుడూ వూహించుకోలేదు. ఆర్థికంగా నేను అడుగు జారినవాణ్ణే కావచ్చు. నీ విషయంలోమాత్రం నేనెప్పుడూ ఏ లోపం చెయ్యలేదు. పల్లెత్తుమాట అనలేదు. మనది పండంటి సంసారం సీతా దాన్లో చిచ్చుపెట్టకు సీతా!

సీత : [గాద్గదికంగా] నన్ను చంపకండీ. చిత్రవధ చెయ్యకండీ.

రామ : చిత్రవధ నీక్కాదు — నాకు. ఈ ముగ్గురిపిల్లల్ని నేనేం చేసుకోను? ఎలా పెంచాలి? రేపొద్దుట వాళ్ళు పెరిగి పెద్దవాళ్ళయి 'అమ్మ'ను గురించిన 'నిజం' తెలుసుకుంటే వాళ్ళెంత యమ యాతన పడిపోతారు? వాళ్ళకి ఏమని చెప్పను? ఏమని సముదాయించను? నన్ను వాళ్ళుకూడా వట్టి చేతకానివాణ్ణిగా జమకట్టి లెక్కచెయ్యకండా తిరిగిన్నాడు నేనిక వేరే నరకాన్ని అనుభవించడం ఎందుకు? అమ్మని దిద్దుకోలేని నాన్న అని నా మొహంమీదే చెంపపెట్టు పెడితే నేనప్పుడు విషంతాగనా? ఉరివేసుకోనా?

కొల్చుకోనా ? నేను అమాయకుణ్ణి కావడమే నేను చేసిన పాపమా ? దానికి యింతటిశిక్ష సీతా ?

[సీత యింతవరకూ కన్నీళ్ళు కారుస్తూనే వుంటుంది. చివరికి ఆమెలోఏదో మొండి ధైర్యం వచ్చింది. కన్నీళ్ళు తుడుచుకుని బయటకు వెళ్ళబోయింది.]

రామ : ఎక్కడికి ?

సీత : సుబ్బరాజుని తీసుకువస్తాను.

రామ : అతనెందుకు ?

సీత : మీలో కలత రేపింది అతనే !

రామ : అనుమానాలకు సాక్ష్యం నువ్వే పలుకుతున్నావా ?

సీత : అనుమానాల్ని అమూర్తుడే కల్పించివుంటాడు.

రామ : నిజం ఎవరు చెప్పినా ఒకేలా వుంటుంది.

సీత : అది నిజంకానప్పుడు ?

రామ : ఎవరన్నా అలాంటి కథలెందుకల్లుతారు ?

సీత : స్వార్థం తీరనప్పుడు.

రామ : ఎవరిస్వార్థం ?

సీత : సుబ్బరాజుది. అతడు నన్ను ప్రేమించాడు నా చిన్నతనంలో కాదు నేను కాలేజీ చదువు వెలగబెడుతున్నప్పుడుకాదు. మా ఎదురింటి స్నేహితుల యిళ్ళకు పదేపదే రాకలు సాగించినపుడూ కాదు – ఈ యింటికివచ్చాక. ఈ కొంపలో ఈ మూణ్ణెల్లూ మీరిచ్చిన ఆతిథ్యం స్వీకరించాక. నాకు ముగ్గురుపిల్లలు కలిగిన ఏడాది తర్వాత.

రామ : ఇంతకు ముందు అతను నీకు తెలీదా?

సీత : కొన్ని సార్లు చూశాను. ప్రత్యేకమైన దృష్టితో కాదు. పెర్రి వాళ్ళనూ, పిచ్చికుక్కల్నీ అలానే చిత్రంగా చూసేదాన్ని. ఆ నాడు నే నతని గురించి ఏపీ ఆలోచించలేదు. ఆలోచించాలనే తలంపు ఎందుక్కలుగుతుంది? పీదిలో వేలమంది జనం వస్తూ పోతూ వుంటారు. వాళ్ళందరి గురించీ ఆలోచించడం ప్రారంభిస్తే నేనొట్టి పిచ్చిదాన్నయినా కావాలి....

రామ : నే నడిగిందానికి యింత ఉపన్యాసం అనవసరం.

సీత : మీ అనుమానానికి యింత ఉపన్యాసం బహుశ: ఒక ఇసుక రేణువేమో! ఇది మామూలు అనుమానం కాదు మిమ్మల్నీ నన్నూ; కళ్ళు తెరవని ముగ్గురిపాపల్నీ మన కుటుంబాన్నీ వంశాన్నీ సర్వనాశనం చేసేసే అనుమానం. దీనికి నేనెంత చెప్పుకున్నా ఏదో సంజాయిషీ చెప్పుకున్నట్టే వుంటుంది.

రామ : నిజమే మరి.

సీత : అయితే ముందు నాప్రశ్నకి సమాధానం చెప్పండి. ఎనిమిదేళ్ళు నాతో కాపురం చేసికూడా నామనస్సు ఎలాంటిదో తెలుసుకోలేక పోయారా?

రామ : మేడిపండు చూసేందుకు ముద్దుగానే వుంటుంది .... నువ్వు నైతికంగా .... పతనమైయ్యావ్!

సీత : శివశివా?

రామ : అతన్నెందుకీ రొంపిలో తలచడం?

సీత : నిజం ఆయనకొక్కడికే తెలుసునుగాబట్టి (స్థిరంగా) సరే అయితే! మిమ్మల్నిక నమ్మించలేను. ఇంతకూ మీరేం చెయ్యదల్చుకున్నా రిప్పుడు?

[రామచంద్రరావ్ ఏం చెప్పడు. కూలబడ్డాడు.]

సీత : [ఇక దుఃఖాన్ని ఆపుకోలేకపోయింది] దేవుడు నన్ను అడవిలో క్రూరాన్ని పుట్టించి వుంటే ఎంత బాగుండి పోయేది? నన్ను నేను నమ్మించుకోలేని అబలను; తప్పులు చెయ్యకపోయినా, చేసే వుంటానని భ్రమ కలిగించే నా పెడసరపు మాటలు; బాధని అణచుకోలేని ఉద్రేకం – ఇన్ని 'సద్గుణాలరాశి'ని – నేను నిప్పు లాంటి దాన్నంటే ఎవరు నమ్మగలరు? ఎనిమిదేళ్ళు కాపురం చేసిన భర్తకే అర్థంకాని సమస్యను తెచ్చిపెట్టిన నేను, ఉత్తమ యిల్లాలినంటే ఎవరు ఒప్పుకుంటారు? .... చూడండీ మిమ్మల్ని బ్రతిమాలుకోవటం లేదు. బ్రతిమాలుకోనుకూడా ; నన్ను ఎవడన్నా చేసెయ్యండి. కాని నేను పతనమైనదాన్ననే వూహను కలలోనైనా రానివ్వకండి .... నేను పతనమైవుంటే యింత బాధ పడను, మీకు అర్థంకాలేకపోయాననేదే నన్ను చిత్రవధ చేస్తోంది.

[రామచంద్రరావు చాలాసేపుమాట్లాడడు సీత అటుతిరిగి కన్నీళ్ళు కారుస్తూనేవుంది. రామచంద్రరావు ఏదో నిర్ణయానికి వచ్చినట్టు నిటూర్పు విడిచాడు.]

రామ : రేపట్నించి సుబ్బరాజుని యిక్కడికి రావద్దని చెప్పు.

సీత : నేను రమ్మన్నానా అతన్ని.

రామ : ఈ యిల్లు అమ్మి అతని బాకీ తీర్చేదాం. తర్వాత మరో చోటుకి దూరంగా పోదాం ఇక్కడ వుండొద్దు.

సీత : ఎందుకు?

రామ : పరాభవాన్ని భరిస్తూ యిక్కడ నే వుండలేను. నడిరోడుమీద నువ్వూ సుబ్బరాజూ చర్చనీయాంశాలయ్యారు.

సీత : అందుకని భయపడి పారిపోతారా?

రామ : తప్పదు నేను అశక్తుణ్ణి. పిరికివాణ్ణి.

సీత : నాకా పిరికితనం లేదు.

రామ : కాని నువ్వో ఆడదానివి సీతా.

సీత : అదో బలహీనత కాదు. ఆ జన్మ పాపం కూడా కాదు. భయపడే వాళ్ళను మరింత భయపెడుతుంది లోకం.

హను : [వచ్చాడు]పూజ పూర్తయిందత్తయ్యా బుజ్జిగాణ్ణి తీసుకురావడానికి నేవెళ్తున్నా [రామచంద్రరావు లోపలికి పోయాడు, హనుమంతరావు బయటకు వెళ్ళబోయాడు.

సీత : హనూ! దార్లో సుబ్బరాజు ఎక్కడన్నా తారసపడితే తీసుకొస్తావా ఓసారి?

హను : సీతమ్మవారి ఆజ్ఞ.

[హను వెళ్ళాడు. రామచంద్రరావు తండ్రిని తీసుకొచ్చి మంచం మీదకూచోబెట్టాడు. సీత అత్తగారి ఫోటో దగ్గర నిలబడి నిట్టూర్పు విడిచింది. మెల్లగా లోపలికి పోయింది]

శ్రీని : రామూ.

రామ : ఏం నాన్నా?

శ్రీని : మీ బావగారింటికి ఓసారి వెళ్ళొస్తావా?

రామ : ఎందుకు?

శ్రీని : ఈ యిల్లు అతనికి అమ్మేద్దాం.

రామ : అక్కడికెళ్ళడం అనవసరం. అయినా ఆయన తీసుకోడు. ఇక్కడే ప్రయత్నించేద్దాం.

శ్రీని : [ఓట్టూర్పు విడిచాడు] చివరికి ఈ కొంపకూడా మిగల్చకుండా మిమ్మల్ని వీధిపాలు చేస్తున్నాను రామూ. నేను బ్రతికిన రోజుల్లోనూ మిమ్మల్ని చంపేశాను; చచ్చిపోతూ కూడా చంపేస్తున్నాను.

రామ : ఇప్పుడలా ఆలోచించుకోవడం దేనికినాన్నా ! ప్రాప్తంఎంతుందో అంతే జరుగుతుంది.

శ్రీని : మిఅమ్మకూడా అచ్చు నీలానేకష్టాలకు చిరునవ్వు నవ్వేది. ప్రాప్తమని సరిపెట్టుకునేది ఆ మహాసాధ్వి. కాని ఆమెను ఒక్కనాడైనా, ఒక్కసారైనా సరిగా చూసిన పాపానపోలేదు. సముద్రమంత కల్లోలాన్ని గుండెల్లో దాచుకుని, ఒక్కనాడూ బయట పడేది కాదు. సరిగ్గా ఆగుణాలే నీకూ వచ్చాయి.

రామ : నేనేం మనసులో బాధ పడటంలేదు నాన్నా.

శ్రీని : అబద్ధం చెప్పడంకూడా నీకు చేతకాదురా. నీ మనసులో లేదని దబాయిస్తున్నబాధ, ముఖంలో కనిపిస్తోంది. నేను గ్రహించ లేదనుకున్నావా ? చదువూ సంస్కారం వుందనే మురిసిపోయాను కాని, వాటివెనక యింత మురికి వుందనితెలిస్తే నీకీ సంబంధం చేసి వుండేవాణ్ణే కాను.

రామ : ఏవిటి నాన్నా ? సీత గురించా నువ్వనేది.

శ్రీని : ఎవరిగురించి ఏవనుకున్నా, ఇక మనకి మిగిలేది ఆ కన్నీళ్ళు ఒక్కటేబాబూ.

రామ : తప్పునాన్నా. సీతమీది అనుమానం పొరపాటు. నువ్వు అక్కణ్ణించి మా మాటలు వినుంటే అవన్నీ తప్పుడు వూహలే. సీతని మనమెవరం అర్థం చేసుకోలేక పోతున్నాం. ఆమె అమ్మలాంటి ఉత్తమురాలు.

శ్రీని : రామూ ! పొగరావడానికి నిప్పురవ్వ కొంతైనా వుండాలి.

రామ : నిప్పే ప్రభ అయినపుడు, పొగసంగతి చర్చించుకోవడం అవివేకంనాన్నా! నేను సీతను అర్థం చేసుకోలేకకాదు ఆమెనలా నిలదీసి అడిగింది ! నాలో బాధ. ఎవరో మన్ని గురించి అనవసరంగా చెప్పుకుంటున్నారనే దుఃఖం.

శ్రీని : వాళ్ళెందు కలా చెప్పుకోవాలి ?

రామ : అదో సరదా వాళ్ళకు. మాటలొచ్చుగాబట్టి ఏదోవాగాలిమనుషులు. ఆ వాగుడుకి ఒక అంశం కావాలి. అందుకు మన పరిస్థితి అలుసయింది.

శ్రీని : మనమే ఎందుకు గురికావాలి బాబూ ?

రామ : నోరు లేని కప్పల మీదికి రాళ్ళెందుకు రువ్వుతారు ? ఇదీ అంతే, మనం పడిన వాళ్ళం. పడినవాళ్ళనేకదా లేవిడీ చేసేది ?.... సీత మీద నాకు గౌరవ ముంది. ప్రేముంది. అన్నిటికీ మించిన నమ్మిక వుంది. చాలు అది పిచ్చనుకో ఏపేరన్నా అనుకో. నాపిచ్చి నా కానందం. [హనుమంతరావ్ వచ్చాడు. పరిస్థితి చూచాడు

హను . అత్తయ్యా ! అత్తయా .... దశకంఠుణ్ణి తీసుకు వచ్చాను.

[సీత లోపలి నించి కోపంగా వచ్చింది హనుమంతరావు ఆమెను అడ్డాడు.]

హను : సీతమ్మవారి కాళికా రూపాన్ని దాల్చకూడదు.

సీత : నువ్వడ్డం తప్పుకో.

హను : తీసుకొచ్చిందినేను. మధ్య నువ్వతని చెంపవాయగొడితే ఆపాపం నాకు చుట్టుకుంటుంది. మగాళ్ళం మేమున్నాంగా.

[ఆమెను ఒకమూలగా నిలబెట్టి బయట నున్న సుబ్బరాజుని పిలిచాడు. "రండిమాష్టారూ" అని. సుబ్బరాజు వచ్చాడు. ఎవరూ మాట్లాడరు. వాతావరణం అగమ్యగోచరంగా వుంది.]

సుబ్బ : నా కిక్కడ కూచునే టైం లేదు, త్వరగా డబ్బు యిచ్చేస్తే వెళ్ళి పోతాను.

రామ : [అర్ధంకాక] డబ్బేమిటి ?

హను : డబ్బుయిస్తావని తీసుకొచ్చాన్లే [తలుపులు దగ్గరగా వేసాడు] కూచోండి మాష్టారూ. మావయ్యా వారికి – ప్రిసీట్ – అంటే ఉచితాసనం చూపించు.

రామ : ఇప్పుడు డబ్బెక్కడుంది ?

హను : వెధవడబ్బు ! కుక్కని కొడితే రాల్తుంది (అని సుబ్బరాజుని కొట్టబోయి. ఆగాడు) సారీ ! ఏం లేదు మావయ్యా డబ్బిస్తా మంటే ఈయన యింటికి వస్తారని అలా చెప్పి తీసుకొచ్చాన్లే.

సుబ్బ : అబద్ధమా అయితే ?

హను : నిజం చెబితే మీరు పారిపోతారుగా ?

సుబ్బ : ఏవిటా నిజం ?

హను : ఇక్కడ, ఇప్పుడు మీకో చిన్న సన్మానం ఏర్పాటు చేశాం. ఏదత్తయ్యా నువ్వుదాచిన చీపురు కట్టా, మావయ్య పాత చెప్పులూ ?

రామ : హనూ !

శ్రీని : ఏవిట్రా నువ్వనే మాటలు ?

హను : (సుబ్బరాజు వెళ్ళబోతూవుంటే ఆపాడు) మీరెక్కడికి వెళతారు. –దశకంఠుడు లేని దహనకాండవా ?

శ్రీని : హనూ ! అతన్ని విడిచిపెట్టు.

హను : నేను విడిచిపెట్టేస్తే ఇతను అత్తయ్యను ఈడ్చుకుపోతాడు.... నువ్వు దగ్గరకు రాకత్తయ్యా – ఎనదర్ వార్నింగ్ నీకిది. ఆయన్ని గౌరవించి తిరిగి పంపించే బాధ్యత నామీద వుంది. (రామచంద్రరావు 'హనూ' అనుకుంటూ దగ్గరకు రాబోయాడు) నువ్వుకూడా మధ్యను కలిగించుకోకు మావయ్యా. (శ్రీనిలేచి నిలబడితే) చూశారా, ముసలాయనకూడా శక్తి వచ్చేసింది – 'వార్' అనగానే, అందరూ శాంతించాలి. శాంతి ! ఈ దశకంతు డైన సుబ్బరాజుగారు ప్రస్తుతం నా అతిధి

శ్రీని : హనూ ! ఇది నీ కుప్రతనం చేష్టలా కనిపించదు చాలావరకు పోతుంది.

హను : ఫరవాలేదు, ఎంతవరకూ పోయినా, అది నాలుగురోడ్ల చర్చా వేదిక దగ్గరకే పోతుంది. అక్కడ మనకిప్పుడు ఎలానూ గౌరవం లేదు. చర్చషూటు మరింత హెచ్చవుతుంది దీంతో.

శ్రీని : హనూ ! నువ్వు తలుపులు తెరుస్తావా – నన్నే వచ్చి తెరవ మంటావా ?

హను : తెరిచి. ఈ నాల్గుగోడల మధ్యనున్న ఆ కాస్త పరువునీ బయటకు విసిరేస్తావా ? (సీత రాబోయింది 'హనూ' అనుకుంటూ) అత్తయ్యా నీకిది ఫైనల్ వార్నింగ్. అక్కణుంచి కదలొద్దు. నీ స్థానం అక్కడే. నేనెంత ఈ చేతకాని శ్రీనివాసులుగారి మనవణ్ణయినా. ఈ పిరికి రామచంద్రరావు మేనల్లుణ్ణయినా వీళ్ళ పిచ్చి 'సుగుణాలు' నాకబ్బలేదు. మానాన్న మహా కర్కోటకుడు ఆయన సుపుత్రుణ్ణి నేను. నా సొంత స్వభావాన్ని రెచ్చగొట్టకండి ... ఆఁ, సుబ్బరాజుగారూ మిమ్మల్ని రెండుమూడు

ప్రశ్నలు మాత్రమే అడుగుతాను. సమాధానాలిచ్చి మీదారిన మీరు వెళ్ళిపోవచ్చు.

సుబ్బ : నేనేం సమాధానాలు యివ్వను .... ఇవ్వకపోతే ఏంచేస్తావ్ ?

హను : ఇక్కడ రెండు జీవచ్ఛవాలూ, ఒక అగ్నిపర్వతం వున్నాయి. ఆపైన ఎ లా నూ నా అభ్యాగత మ ర్యా ద లు తప్పవను కోండి ; వెల్. మీరు సమాధానాలు ఇవ్వకపోయినా అడగడం నా విధి .... మీకు ఆ సీతాదేవి ఎప్పట్నుంచి తెలుసు.

సుబ్బ : నాకేం తెలీదు.

హను : అయితే ఆ నాలుగురోడ్ల సెంటర్లో ఈవిడ గురించి ఎందుకలా ప్రచారాలు చేస్తున్నారు ?

సుబ్బ : నేనేం చెయ్యటంలేదు.

హను : పొలిటీషియన్‌లా అబద్ధాలాడెయ్యకండి ఉఁ.... చెప్పండి.

శ్రీని : చెప్పుబాబూ ! ఏవిఁటన్నావు ? ఎందుకు మా పరువు మర్యాదల్ని యిలా రచ్చ కీడుస్తావ్ ?

సుబ్బ : నాకేం తెలీదని చెప్తుంటే మీక్కాదు ? అసలు నేనక్కడ లేను.

హను : మీరులేరు కాని మీ పదితలలూ అక్కడున్నాయ్. సరే మీరు చెప్పకపోతే నేను చెప్తాను మీ పదితలల్లో ఒకతల "ఆరామ చంద్రరావుభార్య సీత ఒ పెద్ద కథానాయకురాలు తెలుసా అండి. "చెప్పండి విందాం" అంది ఓ మారీచుని కంఠం సుబ్బరాజుగారి దశ కంఠాల్లో మధ్య కంఠం ఫకాలున నవ్వింది. ఆ నవ్వు వాళ్ళ కర్ధమయింది. "మరి చెప్పరేం ? ఆ రామచంద్రుడి ముగ్గురి పిల్లల్లో ఎవరుబాబూ మన అంశం ?" అన్నాడో కుంభకర్ణుడు. "అందరూ అనుకోకూడదా !" అన్నాయి సుబ్బరాజు పదితలలూ

ఏవండీ దశకంఠ సుబ్బరాజూ ఇవేనా డైలాగులు తప్పేవఁన్నా వుందా ?

[సీత గోడవేపు తిరిగి ఏడ్చింది "ఖర్మబాబూ ఖర్మ" అని శ్రీనివాసు కూలి పోయాడు. రామచంద్రరావ్ కుర్చీలో కుమిలి పోయాడు]

హను : అందరూ మూర్ఛపోయారు. సరే నాకా పీక్‌నెస్‌లేదు. సుబ్బరాజు గారూ ! ఇప్పటికైనా వొప్పుకుంటారా మీరు పదిమందిలో అంత సిచాతి సీచఁగా మాట్లాడం ఎంతటి విపరీత పరిణామాలకి దారి తీస్తుందో ! ఒక సంసారం కూలి పోతుంది. ఒక ముసలి గుండె ఆగి పోతుంది. ఒక అగ్నిపర్వతం అరిపోతుంది. ఒక గృహ మేధి ఆత్మహత్య చేసుకుంటాడు. ఇందర్ని హింసించి మీరు బావుకునే దేవిఁటి ? ఏవిఁటి మీకిందులో వచ్చేలాభం ? అది కొందరి పుట్టుక బుద్ధి అనుకోవాలా ? తమాషా అనాలా ? ఏం మాటాడరేం ?.... మీరిలా మాట్లాడరు.

[హనుమంతరావు ఇంతకు ముందు సీతతెచ్చి వొదిలి పోయిన రొట్టెల కర్ర తీస్తాడు రామచంద్రరావు ఛప్పు సవచ్చి పట్టుకుంటాడు]

రామ : హనూ ! నీకేం మతిగాని పోలేదు కదా ?

హను : పోయింది మీకు. నన్ను విడిచి పెట్టు. (విడిలించుకొంటాడు.) వాడి అంతు తేల్చసీయ్, అక్కడే ఆగు మావఁయ్యా. నువ్వు అమాయకుడి వని మీ నాన్న భావం. కాని నువ్వు అనుమానించ గలవ్. అవమానించగలవ్. మాటల్తో చిత్రవధ చెయ్యగలవ్. మీ రంతా జీవచ్ఛవాలనుకున్నాను. కారు. తేనె పూసిన వాదికత్తులు. అలుసుగా కనిపిస్తే చాలు అణగ దొక్కేస్తారు. (సీత ఏడ్చింది) నువ్వెంత ఏడ్చినా ఈ రాళ్ళు కరగవత్తయ్యా. ఆపుయిక.

అత్తయ్యా. వొదిలిచూడు: అతనెక్కడికీ వెళ్ళలేడు. ఆయనకు చావంటే భయం. బతుకంటే పిరికితనం. ఆత్మహత్య చేసుకోడానికి ఎంత గుండె ధైర్యం కావాలో తెలుసా? (రామచంద్రావ్ ఆగిపోతాడు)

సీత : హనూ యింతవరకూ వోపిక పటాను, నీమాటలు మరీ హద్దు మీరుతున్నాయి. ఇది నా సంసారం. దాంట్లో లక్ష అభిప్రాయ భేదాలు వస్తాయి. వాటిని ఎత్తి దెప్పటానికి నీకేం హక్కులేదు.

హను : విన్నారా సుబ్బరాజూ ఆడవాళ్ళకి తన సంసారం మీద ఎలాంటి భావం వుంటుందో?

సుబ్బ : నేనేం మూర్ఖుణ్ణి కాదు ఒకళ్ళ సంసారంలో నిప్పులు పోస్తే నాకొచ్చేదేవిటి?

హను : అదేకదా నేనడిగేను: మరి రోడు సెంటరో తమరు చేసే ప్రచారం అంతరార్థం?

సుబ్బ : నేనేం చెయ్యలేదని లక్షసార్లు చెప్పాను. ఇంతవరకూ నీ యిష్టం వచ్చినట్లు వాగావ్. సహించాను, అర్థం పర్థం లేని విసుర్లు విసిరావ్ భరించాను.నీకు భయపడీకాదు. నువ్వేదో నన్నుచేసేస్తా వనీకాదు.

హను : మరి?

సుబ్బ : నేను పక్కా వ్యాపారిని. మీదగ్గర నా డబ్బుంది. దాన్ని నేను సామదాన దండోపాయాలతో ఎలాగన్నా రాబట్టు కోవాలి.

సీత : అందుకని మా సంసారాన్ని రచ్చకీడుస్తావా? చెప్పు: నీకు బాకీ వుండటమేనా మేము చేసిన అపకారం? బాకీలున్న వాళ్ళందర్నీ యిలానే అవహాస్యాలు చేస్తారా?

రామ : సరే ! నువ్విప్పుడాయన్ని ఏం చెయ్యాలని పిల్చుకొచ్చావ్ ?

హను : నేనేం నిర్ణయిస్తాను ? అతనోనోటంట నిజం కక్కించాలని తీసుకొచ్చాను. తద్వారా మీ మనసుల్లో వున్న అనుమానాలని తీసెయ్యా లనుకున్నాను.

రామ : మాలో అనుమానాలేం లేవు ఎవరో ఏదో వాగినంతలో మేం గుడ్డి వాళ్ళమై పోతామా ?

హను : శ్రీరామ చంద్రుడంతటివాడే చాకలాడి మాటలకి సీతను దూరం చేసుకున్నాడు ఏవఁయ్యా సుబ్బరాజూ నేను నీకింకా ఎంతో టైమ్ యివ్వలేను

సుబ్బ : నేనేం తప్పు చెయ్యలేదు.

హను : అయితే నీకూ సీతాదేవికీ సంబఁధం వుందా ?

సీత : హనూ ! నీకు పుణ్యముంటుంది బాబూ నన్నింకా చంపకు.

హను : ఈ యింట్లో వున్న జీవచ్ఛవాలు నిన్ను చంపే చావు కంటే నేనాడే మాటలు శూలాల్లా వున్నాయా అత్తయ్యా. నిన్ను లోబర్చు కోడానికి ఈ సుబ్బరాజు ఆడిన మాటలు నేనూ తాతయ్యా పక్కనించి విన్నాం. నువ్వు కొట్టిన చెంపపెట్టునీ చూశాం. కానీ తాతయ్య నిన్ను నమ్మటం లేదు ఎందుకు ? నువ్వరిటాకువి. నువ్వు బలవడానికి పుట్టావ్ గాని గౌరవాలు పొందటానికి కాదు. (రామచంద్రావ్ బయటకి పోబోతాడు.) నువ్వెక్కడికి ? నిన్నే ?

రామ : నెనిక్క డిక వుండలేను.

హను : ఆత్మహత్య చేసుకుంటావా ? (రామచంద్రావ్ వెళ్ళబోతూ వుంటే సీత 'ఏవండీ ఏవండీ' అని వెంటపడబోతుంది.) వెళ్ళనీ

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	RNGA113B104
పుస్తకం పేరు	తెలుగు కోపం మరియు బంగారు పంజెక్కు
తారీఖు	22 April 2025
ముందు అట్ట	ఉంది
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	97
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	లేదు
లేని పేజీలు	
తయారు చేసినది	
పేజీలు విడదీసినది	
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	

TRIVENI